# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 23, జూన్ 2023 | 16 పేజీలు


# అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మూలం

**అమరవీరుల ప్రాణ త్యాగాలు తెలంగాణ ఏర్పాటులో ముఖ్యభూమిక వహించాయి**

**అమరవీరుల కుటుంబాలకు ఆక్కున చేర్చుకొని తీర్మానానికి సంపూర్ణ ఆమోదం**

**రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



కరీంనగర్ ప్రభాతవార్త: అమరవీరుల ప్రాణ త్యాగాలు తెలంగాణ ఏర్పాటులో ముఖ్య భూమిక వహించాయని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

2 లో..

## ఆగస్టు 15లోగా వాటర్ ఫౌంటెన్‌ను పనులు పూర్తి చేయాలి

16వ పేజీలో...

## కాంగ్రెస్‌లో చేరడమంటే బీఆర్ఎస్‌కు సహకరించినట్లే

16వ పేజీలో...























వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ పవనపుత్ర ఫిల్లింగ్ స్టేషన్
గ్రా॥ ముస్కానిపేట, మం॥ ఇల్లంతకుంట.

ఉప్పల సత్తయ్య & సన్స్ ఫిల్లింగ్ స్టేషన్
వంతడుపుల రోడ్, గ్రా॥మం॥ ఇల్లంతకుంట.

శ్రీ మణికంఠ ఫిల్లింగ్ స్టేషన్ , S.V.S భారత్ గ్యాస్
గ్రా॥మం॥ ఇల్లంతకుంట.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మూలం

మొదటి పేజి తురువాయి..

గురువారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య ప్రత్యేక సమావేశంలో ముఖ్యఅతిధిగా మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం శ్రీకాంతాచారి, పోలీస్ కిష్టయ్య తమ విలువైన ప్రాణాలను అర్పించారని, అమరవీరుల త్యాగాలే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలం అన్నారు. అమరుల త్యాగాలను వెలకట్టలేమని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు సీఎం కేసీఆర్ అక్కున చేర్చుకున్నారు. పోలీస్ కిష్టయ్య కుటుంబానికి అండగా నిలిచామని తెలిపారు. ఆయన బిడ్డ ప్రస్తుతం డాక్టర్‌గా పనిచేస్తుందన్నారు. అమరవీరుల త్యాగాలను మరిచిపోము ఎప్పటికి స్మరించుకుంటున్నామని అమరు త్యాగాలే నానా అభివృద్ధికి మూలమని అన్నారు. సమైక్య పాలకులు మన గోదావరి నీటిని మన బొగ్గును దోచుకున్నారని, గోదావరి తెలంగాణలో ప్రవహించనంత దూరం ఎక్కడ కూడా ఆగకుండా పరుగులు తీసేదని, మనకి గోదావరి నది ఉన్న, ఎన్టీపీసీ ప్లాంట్ ఉన్న సాగునీటి, కరెంటు ఇబ్బందులు తప్పలేదన్నారు. గతంలో సరియైన అవకాశాలు లేక యువత దుబాయ్ బొంబాయి చేసేవారని, వలసలు ఎక్కువగా ఉండేవని అన్నారు. పవర్, క్రాస్ హాలిడే ఇచ్చేవారన్నారు. ఇప్పుడు స్వయం పాలనలో గోదావరి నదిపై





కాళేశ్వరం వద్ద ప్రాజెక్టును కట్టి సాగునీటి ఇబ్బందులు తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దని మన బొగ్గు మనకు రావడంతో కరెంటు ఇబ్బందులు లేకుండా పోయాయి. అమరవీరుల కుటుంబాలను ఆక్కున చేర్చుకోనే తీర్మానంకు సభ్యులు సంపూర్ణ అమోదం తెలిపారు. ఈ సందర్భంగా 31 మంది అమరుల కుటుంబ సభ్యులకు మంత్రి సన్మానించారు. అనంతరం జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికైన గ్రామపంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులను మంత్రి సన్మానించారు. ముందుగా అమరవీరుల జ్ఞాపకార్థం 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ.. అమరుల త్యాగం వల్లనే తెలంగాణ సాధించుకున్నామని వారి త్యాగఫలమే తెలంగాణ అభివృద్ధికి మూలం అన్నారు. అమరులను స్మరించుకునేందుకు గురువారం విశేష సమావేశం జిల్లా పరిషత్, మున్సిపల్ గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసి ప్రత్యేక తీర్మానం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులందరికి సెల్యూట్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, జిల్లా పరిషత్ సీఈఓ ప్రియాంక, జిల్లా అధికారులు, జడ్పిటీసీలు, ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు వెల్లకట్టలేనివి

**- ఎన్‌టివైఎస్ఎస్ అధ్యక్షుడు బిజిగిరి నవీన్**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని నవ తెలంగాణ యువజన సంక్షేమ సంఘం(ఎన్‌టివైఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు బిజిగిరి నవీన్‌కుమార్ అనానరు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎన్‌టివైఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజిగిరి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. అమరుల త్యాగాలను వెలకట్టలేమని అమరవీరుల త్యాగం ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగిందని, తెలంగాణ సాధన కోసం శ్రీకాంతాచారి, పోలీస్ కిష్టయ్య, మరి ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను అర్పించారని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో చాలా మంది విద్యార్థులు అమరులై ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కీలకపాత్ర పోషించాలని అమరవీరుల త్యాగాలు మరువలేనివ్వని, ప్రభుత్వం అమరవీరుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు నిప్పు కనికల్లాగా పాల్గొని పోరాడారని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం



లెక్కచేయకుండా పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమాలు అమరులైన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అమరవీరుల కుటుంబాల్లో ఒకరికి పెన్షన్ ఇవ్వాలని అమరవీరుల త్యాగాలు గుర్తుచేస్తూ జిల్లా కేంద్రాల్లో లైబ్రరీ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గాదాం స్వామి యాదవ్, కరీంనగర్ విశ్వ సహాయ ఫౌండేషన్ కన్వీనర్ పులిమాటి సంతోష్, శాతవాహన ఎన్జీవో అధ్యక్షుడు గుండేటి శ్రీనాథ్, వంశీ, రాజు, అంజి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్య ఎమ్మెల్యే పట్టించుకోవాలి

**- ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు అప్పుల పాలై రోడ్ల మీద, దళారులేమో విలాసవంతమైన జీవితాలా ?**

**- దళారుల నుంచి డబ్బులు ఇప్పించకుండా అడ్డుకుంటున్నదెవరు ?**

**- దళారుల ఆస్తులను జప్తు చేసి బాధితులకు ప్రభుత్వం చొరవ తీసుకొని డబ్బులు ఇప్పించాలి**

**- ఎమ్మెల్యే మౌనం విడనాడాలి - బాధితులకు అండగా నిలవాలి**

**- సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ డిమాండ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉద్యోగాలు పెట్టిస్తాని నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసిన ఆర్ఎఫ్‌సిఎల్ దళారులపై తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే వారి అనుచరులను, దళారులను, తనను తాను రక్షించుకోవడానికి అఖిల పక్ష కమిటీ ఏర్పాటు చేసుకొని బాధితులకు అండగా నిలిచేది పోయి, దళారులకు ఎమ్మెల్యే అనుకూలంగా ఉండి, అరవై శాతం ఇస్తామని చెప్పి దళారులు, అఖిల పక్షం అందరూ కలిసి విలాసవంతమైన జీవితాలు గడుపుతూ ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులను ముంచుతూ ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపించారని సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ ఆ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా ఒక తంతు అయితే ఇప్పుడు కొత్తగా అజ్ఞాత వాసి కొలువుల దందాలో తెరపైకి వచ్చి బాధితుల పైసలు ఎగవేసే యత్నం చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. అజ్ఞాత వాసికి ప్రత్యేక క ఓర్టు పేరుతో ఏర్పాటు చేసిన ప్లీడరు దళారులకు వంత పాడుతూ బాధితులకు డబ్బులు వాపస్ ఇప్పించకుండా అడ్డుకుంటున్న అజ్ఞాత వాసి, ప్లీడరు ఎవరో వారిపై ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామగుండం ఎరువులు ఫ్యాక్టరీలో ఉద్యోగాలు పెట్టిస్తామని దాదాపు 700 మందికి పైగా నిరుద్యోగుల నుంచి దళారులు నమ్మించి, మాయ మాటలు చెప్పి కోట్లాది రూపాయలు వసూలు చేసి జల్సాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బాధితులు రోడ్లపైకి వచ్చి డ్బుల కోసం ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల నుంచి డబ్బులు ఇప్పించకుండా అడ్డుకుంటున్న ప్రత్యేక కోర్టు ప్లీడరుపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు డబ్బులు ఇప్పించకుండా స్థానిక ఎమ్మెల్యే దళారులకు వంత పాడుతూ బాధితులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. బాధితులకు న్యాయం చేయకుండా ప్రత్యేక కోర్టు పెద్దలను ప్రభుత్వం గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో సిపిఐ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి దళారులు, ఎమ్మెల్యే ఇంటి ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. రామగుండం దశాబ్ది ఉత్సవాలలో లేక తన ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నారా అని ఆయన ఎద్దేవ చేశారు. దశాబ్ది ఉత్సవాలు కాదు... ఎమ్మెల్యే చేసిన అవినీతి ఉత్సవాలు చేసుకుంటున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారని ఆయన ఆరోపించారు.





## మానకొండూర్‌కు రూ.20కోట్ల నిధులు మంజూరు

**- మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే రసమయి కృతజ్ఞతలు**



**మానకొండూర్, ప్రభాతవార్త :** సదాశివపల్లి కేబుల్ బ్రిడ్జి నుండి మానకొండూర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం రూ.20కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించడం పట్ల రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ కరీంనగర్‌లో బుధవారం రాత్రి తీగల వంతెన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐటీ శాఖమంత్రి కేటీఆర్‌ను సదాశివపల్లి నుండి మానకొండూర్ వరకు ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరగా, వెంటనే స్పందించిన ఆయన రూ.20కోట్లు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రి కేటీఆర్ సహకారంతో మానకొండూర్‌ను మరింత అభివృద్ధి చేసుకుంటామని ఎమ్మెల్యే అన్నారు.

## కేంద్రంలో మరోసారి అధికారంలోకి వచ్చి భాజాపా హ్యాట్రిక్ సాధిస్తుంది

**- రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుంది**

**- గోదావరిఖనిలో ఇంటింటికి బిజెపి**

**- నపాల్గొన్న జాతీయ కమిటీ సభ్యులు డాక్టర్ వివేక్, మాజీ ఎమ్మెల్యే సొమారపు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశ ప్రజలు కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలనను కోరుకుంటున్నారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి మాజీ ఎంపీ డాక్టర్ వివేక్ వెంకటస్వామి, రామగుండం మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ అన్నారు. సేవా సుపరిపాలన, పేదల సంక్షేమం ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ఆయన పరిపానను దేశంలోని కోట్లాది మంది ప్రజలు ఆకాంక్షిస్తున్నారని, వారు తేల్చి చెప్పారు. భాజాపా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంటింటికి బిజెపి అన్న పేరుతో గోదావరిఖని రాంమందిర్ ఏరియాలో బిజెపి నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రజలను స్వయంగా కలిశారు. ఈ సందర్భంగా వారు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పేద ప్రజలకు జరుగుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారిని కలిసిన వార్త విలేఖరితో మాట్లాడారు. దేశంలో అంత్యోదయ స్ఫూర్తితో దేశంలోని 80 కోట్ల మందికి ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ఉచిత రేషన్ పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 3 కోట్ల పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. దేశంలోని 11.8 కోట్ల గృహాలకు నల్లా నీరు, విద్యుత్ ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే 48.3కోట్ల జన్ దన్ ఖాతాలను తెరిపించి బ్యాంకింగ్ వ్యవస్థలో పేదలను అనుసంధానం చేస్తున్నట్లు వారు ప్రజలకు వివరించారు. అలాగే ప్రధాన మంత్రి స్వనిధి యోజన పథకం ద్వారా 34 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణాలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. దేశంలో పేదరికంతో బాధ పడుతున్న వారికి ప్రధాన మంత్రి లక్షల కోట్ల రూపాయలతో అనేక రకాలుగా సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్న వారు ప్రజలకు వివరించారు. రామగుండం కార్పొనరేషన్ 10వ డివిజనర్‌లో గురువారం ఉదయం ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, రాష్ట్ర నాయకురాలు సొమారపు లావణ్య, వడ్డెపల్లి రాంచందర్, దుబాసి మల్లేష్, కుసుమ కుమారి, మల్లికార్జున్, మాతంగి రేణుక, పిడుగు క్రిష్ణ, జక్కుల నరహరి, మామిడి రాజేష్, దాసరి శ్రీనివాస్, మిట్టపల్లి సతీష్ కుమార్, కన్రావుల డేవిడ్, ఈదునూరి చిరంజీవి, తిప్పారపు సుదర్శన్, కిషన్ రావు, పెండ్యాల శ్రీకాంత్, బద్రి దేవేందర్, రావుల స్వరాజ్ తదితరులున్నారు.

# అమరుల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

**- శాసన మండలి చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు**

**- అమరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అమరుల త్యాగ ఫలంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద గల అమరుల స్థూపం వద్ద నిర్వహించిన అమరుల సంస్మరణ దినోత్సవంలో శాసన మండలి చీఫ్ విప్ టి.భాను ప్రసాద రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలు పాల్గొని అమరవీరుల స్థూపంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో అమరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ తొలి, మలి, తుది దశ ఉద్యమాల్లో రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్క



చేయకుండా అనేక మంది త్యాగధనులు ఉద్యమంలో పాల్గొన్నారని, వారి త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. 1969లో ఉవ్వెత్తున వచ్చిన ప్రజా ఉద్యమం తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆకాంక్ష ప్రజలలో ఉన్నప్పటికీ, దానికిఒక వేదిక కల్పించి 2001లో ఉద్యమాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభించా రని, 14 ఏళ్ల పాటు శాంతియుతంగా ఉద్యమ పంథాతో ముందుకు తీసుకొని వెళ్లారని ఆయన తెలిపారు. అమరుల ఆశయాల సాధన దిశగా మనమంతా కృషి చేయాలని, వారి ఆశయాలను నిరంతరం గుర్తు చేసుకుంటూ ఆ దిశగా రాష్ట్ర ప్రయాణం జరగాలని, సిఎం కెసిఆర్ నాయకత్వంలో ఉద్యమ ఆకాంక్షలను అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ అద్భుత పాలన సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అమరుల త్యాగం అని, అనేక మంది ఉద్యమకారులు చేసిన త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని, వీరి త్యాగాలను మనం నిరంతరం స్మరించు కుంటూ వారి ఆశయ సాధనకు ఐకమత్యంతో కృషి చేయాలని అన్నారు. అనంతరం పెద్దపల్లి నియోజక వర్గంలోని అమరవీరుల కుటుంబాలను వారు ఘనంగా సన్మానించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరవీరుల కుటుంబాలతో శాసన మండలి చీఫ్ విప్, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ అల్పాహారం స్వీకరించారు. కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులు, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, జూలపల్లి జడ్పిటిసి లక్ష్మణ్, శ్రీరాంపూర్ జడ్పిటిసి తిరుపతి రెడ్డి, సుల్తానాబాద్ ఎంపిపి బాలాజీ రావు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తదితరులున్నారు.

# దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్ము దుర్వినియోగం

**-- మాజీ ఎంపిపి సారయ్య గౌడ్**

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాత వార్త:

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని మాజీ ఎంపిపి సారయ్య గౌడ్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిపి సారయ్య గౌడ్, ఎండి. మునీర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నుంచి ర్యాలీ గా వెళ్లి పది తలల రావణాసురుడు కేసీఆర్ అని ఫ్లెక్సీల పై ముద్రించి,ప్రధాన బస్టాండ్ కూడలి వద్ద తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల నిధులను దుర్వినియోగం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమాల దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, ఇందుకు నిరసనగా దశాబ్ది దగా పేరుతో కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అడ్డుకున్న వదలకుండా దశాబ్ది ఉత్సవాలు దగా అంటూ నినాదాలు చేస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ....



ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, మేనిఫెస్టో పెట్టిన మోసపూరితమైన హామీలు కేజీ నుంచి పిజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజు రియంబర్స్ మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణమాఫీ, 12 శాతం ముస్లీం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్లు, ప్రజలకు ఆశ చూపుతూ ఎలక్షన్లలో గెలిచారని 1200 మంది ప్రాణ త్యాగాల ఫలితంతో వచ్చిన తెలంగాణలో దొరలు, పెత్తందారులు దోచుకుంటు న్నారని, రైతులు బాధలో ఉంటే నాయకులు ఉత్సవాల పేరుతో సంబరాలు చేసుకోవడం ఏంటని, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్ము వృథా చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోసమే ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. బిసి బంధు కొరకు ప్రభుత్వ కార్యాలయంలో సర్టిఫికేట్ల కొరకు రోజుల కొద్ది పడి కాపులు కాస్తున్నారని, కొన్ని కులాల వారికే సర్టిఫికేట్లు పేరుతో ఇబ్బందులు చేస్తున్నారని, ఉస్తోడికి ఏ సర్టిఫికేట్లు అవసరం లేదని, ఈ ప్రభుత్వం పెత్తందారులకు కొమ్ముకాస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారి రమేష్, పులి ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీనివాస్, రాంప్రసాద్, మాదాసు సతీష్, గజవేన సదయ్య, గీస రాజయ్య, అల్లం దేవేందర్, హరీష్, కొండరాజు, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**- చంద్రుపట్ల రాంరెడ్డి**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంథని రాయపోశమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సీనియర్ నాయకులు తిరుపతి, ఓదెలు, సంజీవ్, హరీష్, వినయ్, రాజయ్య తదితరులున్నారు.

## రాష్ట్ర సాధనలో అమరుల ప్రాణ త్యాగాలు మరువలేనివి

**- పెద్దపల్లి జడ్పిన చైర్మన్ పుట్ట మధూకర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రాష్ట్ర సాధనలో అమరులు చేసిన ప్రాణ త్యాగాలు మరువలేనివని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. జడ్పి చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 21 రోజు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జడ్పి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, రెండు నిమిషాలు మౌనం పాటించి, అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి, అమరుల సంస్మరణ తీర్మాణం చేశారు. కార్యక్రమంలో జడ్పి సీఈవో శ్రీనివాస్, జడ్పిటిసిలు, జడ్పి కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## పదవీ విరమణ పొందనున్న జిఎం ఓసిపికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి సంస్థలో జనరల్ మేనేజర్ ఓసిపిలు కార్పొరేట్‌గా విధులు నిర్వహిస్తున్న వై.గోపాల కృష్ణమూర్తి పదవీ విరమణ ఈ నెల 30న పొందనున్నారు. గురువారం ఆయనను సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిఎం ఎ.మనోహర్, ఇతర అధికారులు పుష్ప గుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి సత్కరించి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం ఎ.మనోహర్ మాట్లాడుతూ పలు పదవుల్లో సుమారు 37 సంవత్సరాలు సింగరేణి సంస్థలో విధులు నిర్వహించి, క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందిన జిఎం వైజికె మూర్తి చేసిన పనులను గుర్తు చేసుకుంటూ కొనియాడారు. కార్యక్రమంలో అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం బచ్చ రవీందర్, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ,న మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ తదితరులున్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మున్సిపల్ పరిధిలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ధర్నా కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం వందల కోట్ల నిధులను దుర్వినియోగం చేస్తుందని, ప్రభుత్వ వ్యయంతో పార్టీ ప్రచారాలను కొనసాగించుకుంటుందని ఆరోపించారు. స్వాతంత్ర సమర యోధులను, జాతీయ జెండాను, అమరవీరులను అవమాన పరిచే విధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మినుపాల ప్రకాష్ రావు, ఉట్ల వరప్రసాద్, వేగోళం అబ్బయ్య, ధనాయక్, దామోదర్ రావు, కుమార , కిషోర్, రఫీక్, రాజు, రాజయ్య కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరువలేనివని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని స్థానిక రాజీవ్ రహదారి పక్కన అమరవీరుల స్థూప నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ అమరవీరుల దినోత్సవం రోజు స్థూపానికి భూమి పూజ చేయడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

### శ్రీకాంతాచారికి నివాళులు...

తెలంగాణ ఉద్యమంలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంత చారికి విద్యార్థి జెఏసి కన్వీనర్ సూర శ్యామ్ ఆధ్వర్యంలో విద్యార్థులు స్థానిక చౌరస్తా వద్ద శ్రీకాంత్ చారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. శ్రీకాంత్ చారి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని, ఉద్యమ సమయంలో ఎంతో మంది విద్యార్థులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమంలో పాల్గొన్నారని, అలాంటి వారికి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.

**బహిరంగ వేలం ప్రకటన**

చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ఊర చెరువులో గల **100** ఎండిన తుమ్మచెట్లు తొలగించి, అట్టి చెట్లను బహిరంగ వేలం వేయుటకు గాను **24/06/2023** శనివారం రోజున ముల్కనూర్ గ్రామపంచాయితీ ఆవరణంలో ఉదయం **10**గంటలకు నిర్వహించబడునని సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి తెలపనైనది.

ఇట్లు
గ్రామపంచాయితీ ముల్కనూర్
మండలం: చిగురుమామిడి

కోరుట్ల వార్త

# కోరుట్లలో ఇంటింటికి బీజేపీ



కోరుట్ల, ప్రభాతవార్త

మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఒకే రోజు 35లక్షల కుటుంబాలతో బీజేపీ మమేకం అయ్యేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బీజేపీ నాయకులు కనీసం వంద కుటుంబాలను పలుకరించే విధంగా "ఇంటింటికి బీజేపీ" కార్యక్రమం చేపట్టారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు 142, 143బూత్‌లో సీనియర్ నాయకులు పీసరి నర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, 174బూత్ అధ్యక్షుడు మాసం ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ పెండెం గణేష్, 158బూత్‌లో బూత్ మహిళాధ్యక్షురాలు మాడవేణి స్వప్న ఆధ్వర్యంలో కౌన్సిలర్ మాడవేని నరేష్‌లు బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని, పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 9ఏళ్ల పాలనలో దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై గడపగడపకు వెళ్లి పజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు పెండెం గణేష్, మాడవేని నరేష్, అలెఖ్యమురళి, దసారి సునీతరాజశేఖర్, నాయకులు పోతుగంటి శ్రీనివాస్, రాచమడుగు శ్రీనివాస్‌రావు, దాసరి రాజశేఖర్, సోరుపాక రమేష్, రాజేందర్, జ్ఞానేశ్వర్, సాయిచంద్, శ్రవణ్, నవీన్, రమణ, నవీన్, లోకేష్, వంశీ, తిరుపతి, వికాస్, గుండేటి సాయికుమార్, వంశీ, అభిషేక్, విశ్వేష్, ఉదయ్, సాయి, దీరజ్, వసంత్, వినయ్, హర్షవర్ధన్, విజయ్, రాజశేఖర్, మధు, ప్రభాస్, మహిళ నాయకురాళ్లు పద్మారాణి, సల్ల సుజాత, ముత్యాల లతలు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణ శివారులోని ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో కోరుట్లలో జగన్నాథ రథయాత్ర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవేంకటేశ్వరాలయం నుండి ప్రారంభం కాగా పోలీసుస్టేషన్, ఐబిరోడ్, నందిచౌరస్తా, కొత్త బస్టాండ్, కెనరాబ్యాంక్, కొత్త బస్టాండ్, గాంధీరోడ్ మీదుగా శ్రీవేంకటేశ్వరాలయం వరకు రథయాత్ర చేరుకొని స్థానిక శ్రీవాసవీ కళ్యాణ భవనం వరకు ముగిసింది. స్థానిక వాసవీ ఆలయంలో సంకీర్తన, ప్రవచనం, సాంస్కృతిక కార్యక్రమాలు, మహా హారతి కార్యక్రమాలు చేపట్టారు. ఈ రథయాత్రలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని హరేరామ హరే కృష్ణ నామాలతో మునిగి తేలిపోయారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# వ్యక్తి అనుమానస్పద మృతి..!

## కొట్టిచంపారని కుటుంబ సభ్యుల ఆరోపణ..?

కోరుట్ల, ప్రభాతవార్త





పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన ఇప్ప సుమన్ (32)అనే వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సుమన్‌ను అదే ప్రాంతానికి చెందిన రాంచంద్రం, నారాయణ అనే వ్యక్తులు శుభకార్యానికి పిలిచి కొట్టిచంపారని ఆరోపించారు.? సుమన్ కావాలనే దొంగ అనే నేపంతో కొట్టి మురికి కాల్వలో పడేసి, పడిపోయినట్లు తమకు సమాచారం ఇవ్వడంతో ఇంటికి తీసుకెళ్లామన్నారు. ఇంటికి తీసుకెళ్లిన కొద్ది సమయంలోనే సుమన్ మృతి చెందాడన్నారు. గతంలో సుమన్‌కు రాంచంద్రం, నారాయణలకు గతం లో డబ్బుల విషయంలో గొడవ జరుగగా, ఇరువురిపై కేసులు అయినట్లు సమాచారం. సీఐ ప్రవీణ్‌కుమార్‌ను వివరాల ప్రకారం మృతుని భార్య గంగజల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. పూర్తి విచారణ చేపట్టి, రిపోర్ట్ ఆధారంగా సుమన్ మృతికి కారణాలు తెలుపుతామన్నారు. పోలీసులు అదుపులో ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. సంఘటన స్థలానికి చేరుకొని డీఎస్పీ రవీందర్‌రెడ్డి, కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్‌లు విచారణ చేపట్టారు. మృతునికి భార్య గంగజలతో పాటూ ఒక కొడుకు, ఒక బిడ్డ ఉంది.

# బాధితునికి పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఆనంద్‌నగర్‌లో గల ఆర్య క్షత్రియ సంఘ కార్యాలయంలో గల అమ్మకానికి ఉంచిన బట్టలతో పాటూ సంఘ కార్యాలయం ఇటీవల అగ్నికి ఆహుతి అయ్యింది. కాగా బాధితుడు శ్రీనివాస్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా నష్టపోయిన బాధితునికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పీసరి నర్సయ్య, ఇందూరి తిరుమలవాసు, సోరుపాక రమేష్, పోతుగంటి శ్రీనివాస్, ఇట్యాల నవీన్, దామోదర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ధి ఉత్సవాలు కాదు.. ఇది దశాబ్ధి దగా...

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న దశాబ్ధి ఉత్సవాలు కాదని, ఇది దశాబ్ధి దగా ఉత్సవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించి, దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది దశాబ్ధి ఉత్సవాలు కావని, దశాబ్ధి ఉత్సవాల పేరు చెప్పి కోట్ల రూపాయాల ప్రజాధనం దుర్వినియోగం చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ వాళ్లకి సంబంధించిన పార్టీ పండవగా జరుపుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పాలన పట్ల విసుగు చెంది ఉన్నారని, ప్రజల బీఆర్ఎస్ పాలనను శాపంగా భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెట్టి లింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, అంది మారుతి, నయీం, అంజిరెడ్డి, లక్ష్మణ్, తుపాకుల భాజన్న, రవీందర్‌రెడ్డి, విజయ్, గంగాధరి సతీష్, అశోక్, బారి, నర్సయ్య, సత్యనారాయణ, నజ్జు, జబ్బార్, అవేజ్, ఫయాజ్, శ్రీనివాస్, శ్రీకాంత్, భాస్కర్, వాసం అజయ్, వేణు, మహేష్, శశిందర్, రాజేందర్, నసీర్‌లు పాల్గొన్నారు.

# "అమరుల సంస్మరణ" కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారం పట్టణంలోని పురపాలక సంఘం ఆవరణలో "అమరుల సంస్మరణ" కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన అమరులకు నివాళులర్పించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నామన్నారు. అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణగా మార్చి అమరుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నారన్నారు. అనంతరం సమావేశ మందిరంలో అమరుల సంస్మరణ తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అయాజ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# వికలాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను ప్రభుత్వం ఆదుకోవాలని దివ్యాంగుల ఐక్యవేదిక కోరుట్ల నియోజకవర్గ నాయకులు అన్నారు. తమ ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఆర్డీఒకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు రూ. 10వేల పెన్షన్ ఇవ్వాలని, ఇల్లులేని ప్రతి ఒక్క దివ్యాంగ కుటుబానికి డబుల్‌బెడ్ రూంలు ఇవ్వాలన్నారు. ఏలాంటి అర్హత లేకుండా వికలాంగులకు మోటర్ సైకిల్స్ అందించాలని, దళితబంధు తరహాలో రూ. 10లక్షలు, విద్యార్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రతి నెల సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

# రైతు బంధుకు దరఖాస్తు చేసుకోండి

## - ఏఓ చిందం శ్రీకాంత్

ముత్తారం, ప్రభాతవార్త.

జూన్ 16, 2023 వరకు పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. రైతులు రైతు బంధు దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్ జిరాక్స్, పట్టాదారు పాసు బుక్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఆయా గ్రామాల్లోని రైతు వేదికల్లో ఏఈఒలను సంప్రదించాలని తెలిపారు. మండల వ్యాప్తంగా కొత్తగా 477 మంది రైతులు రైతు బంధుకు అర్హత సాధించారని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని పారుపల్లి 11 కెవి లైన్ మరమ్మత్తుల దృష్ట్యా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎఎఇ అక్బీర హుస్సేన్‌దాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడ తుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# పెద్దమ్మ తల్లికి బోనాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని చిన్నమెట్‌పల్లి,మోహన్‌రావుపేట గ్రామాల్లో పెద్దమ్మ తల్లికి బోనాలను ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలతో ఆటపాటలతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా పెద్దమ్మ ఆలయానికి చేరుకొని నేవేద్యం సమర్పించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది

**- అమరులకు ఘనంగా నివాళులు అర్పించిన జర్నలిస్టులు**



*వేములవాడ, ప్రభాతవార్త :*
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని టీయూడబ్ల్యుజేహెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం వేములవాడ ప్రెస్‌క్లబ్ హెచ్143 ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు ప్రాంతం నుండి బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజన్న ఆలయ ప్రాంగణంలో జై తెలంగాణ జై జై తెలంగాణ జోహార్ తెలంగాణ అమరవీరులకు.. జోహార్ జర్నలిస్టు అమరవీరులకు అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన రహదారి గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. మూడు రంగుల జెండాలను చేతిలో పట్టుకొని జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించడం డిజే సౌండ్‌తో తెలంగాణ ఉద్యమ పాటలు పట్టణ వాసులను ఆకట్టుకుంది. తిప్పాపూర్ బస్టాండ్‌లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన జర్నలిస్టులు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరుల యాదిలో వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అంటూ నినదించిన జర్నలిస్టులు కొవ్వొత్తుల ర్యాలీని కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణ జర్నలిస్టులకు ఎనలేని సంక్షేమ ఫలాలు అందుతున్నాయని గుర్తు చేశారు. మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కార్పోరేట్ వైద్య సౌకర్యం అందజేసేందుకు ప్రభుత్వం పెద్దలతో చర్చలు జరుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కార్యవర్గం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుపంపిణీ చేసిన జడ్పీటీసీ



*మానకొండూర్, ప్రభాతవార్త :*
మండలంలోని ముద్దికుంట గ్రామానికి చెందిన ఐలవేణి వినోద్‌కు రూ.28000 రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేయగా మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ లబ్దిదారునికి చెక్కును గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# 9ఏళ్ల నరేంద్రమోడీ పాలనపై బీజేపీ ఇంటింటా ప్రచారం



*మానకొండూర్, ప్రభాతవార్త :*
మండలంలోని పచ్చునూర్, ఈదులగట్టపల్లి గ్రామాలలో మహాజన్ సంపర్క్, అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం బీజేపీ నియోజకవర్గం ఇంచార్జి గడ్డం నాగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో ఇంటింటా బీజేపీ కార్యక్రమం, అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడ్డం నాగరాజు, రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ పలు గ్రామాలలో ఇంటింటికి బీజేపీ నాయకులు తిరుగుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 9ఏళ్ల పాలనలో చేపట్టి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటా ప్రచారం చేపట్టారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ బీజేపీ ప్రభుత్వం ఆలోచన విధానంతో నరేంద్రమోడీ ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు అనుగుణంగా నరేంద్రమోడీ ప్రభుత్వ పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పాని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి సొన్నకుల శ్రీనివాస్, నాయకులు కంది రాజిరెడ్డి, భాషాబోయిన ప్రదీప్‌యాదవ్, మార్కొండ రమేష్, బల్ల అంజి, పూసాల బోసు, పిన్నింటి రాజేందర్‌రెడ్డి, ఉయ్యాల శశిధర్, కూరకుల రాజు, పెంట రమేష్, బాలగోని శ్రీనివాస్, గుండేటి లక్ష్మీనారాయణ, రాజు పాల్గొన్నారు.

# రూ.లక్ష సహాయంకోసం దరఖాస్తులు

**-మానకొండూర్ ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు**



*మానకొండూర్, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం మానకొండూర్ మండలంలో బీసీ కుల కృత్తుల వారు 1091 దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకున్నట్లు మానకొండూర్ ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు గురువారం తెలిపారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బీసీ కులవృత్తుల ఆర్థిక సహాయం కోసం మండలంలో 1091 దరఖాస్తులు చేసుకొనగా, 172దరఖాస్తులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కులవృత్తి జాబితాలో లేనివని తెలిపారు. మిగితా 919దరఖాస్తులు ఆర్థిక సహాయం పొందుటకు అర్హతగల కులాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్దిదాల జాబితాను జూలై 4వ తేదీలోపు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల జాబితా తయారు చేసి ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు.

# హామీలు నెరవేర్చకుండా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం ఎందుకు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



*ధర్మపురి,ప్రభాతవార్త :*
ముఖ్యమంత్రి కెసిఆర్ ఓట్ల కోసం హామీలు ఇస్తూ,వాటిని నెరవేర్చకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని,హామీలు నెరవేర్చకుండా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం ఏంటని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది దగా పేరుతో ధర్మపురి మండల కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమ చేపట్టారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక నంది విగ్రహం నుండి ర్యాలీగా బయలుదేరి తాహశీల్ చౌరస్తా కార్యాలయం వద్దకు చేరుకున్నారు.తహశీల్ చౌరస్తా ముందు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ 2014 సంవత్సరంలో ధర్మపురికి ప్రచార కార్యక్రమాలకు వచ్చి,ధర్మపురి అభివృద్ధి కోసం రూ.500 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు.రైస్ మిల్లర్లు వరి ధాన్యాన్ని కోత విధిస్తే మంత్రులు,ప్రజాప్రతినిధులు ఒక్కరు కూడా పట్టించుకోలేదని,ధర్మపురిలో తాగునీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నా కూడా మంత్రి కొప్పుల ఈశ్వర్ సమస్యను పరిష్కరించడం లేదని ఆరోపించారు.కళ్యాణలక్ష్మి,సిఎం సహాయనిధి చెక్కులు పంచడమే అభివృద్ధి కాదని,ప్రజల మౌళిక సమస్యల్ని పరిష్కరించాలని పేర్కొన్నారు.అనంతర జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి,తహశీల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు సంగనభట్ల దినేష్,శైలేందర్‌రెడ్డి,నిశాంత్‌రెడ్డి,రాము లుగౌడ్,పూదరి రమేష్,కుంట సుధాకర్,మురళి,ప్రసాద్,మొగిలి,వేముల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శిపై దాడిచేసిన యువకుడిపై కేసు

*మానకొండూర్, ప్రభాతవార్త :*
మండలంలోని ఊటూరు గ్రామపంచాయితీ కార్యదర్శి కొయ్యడ దేవేందర్‌పై ఇదే గ్రామానికి చెందిన కొయ్యడ శ్రీనాథ్ అనే యువకుడు దాడిచేసిన సంఘటనలో కేసు నమోదు చేసినట్లు సీఐ మాదాస్ రాజ్‌కుమార్ గురువారం తెలిపారు. సీఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఊటూర్ గ్రామపంచాయితీ కార్యదర్శి కొయ్యడ దేవేందర్‌ను గ్రామానికి చెందిన శ్రీనాథ్ అనే యువకుడు విధులకు ఆటంకాలు కలిగిస్తూ, చంపుతానని బెదిరించి గ్రామస్తుల ఎదుట దాడి చేశాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# ఘనంగా అమరవీరుల దినోత్సవం

*మానకొండూర్, ప్రభాతవార్త :*
తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలలో భాగంగా మండలంలో అమరవీరుల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల సభలో ఎంపీపీ ముద్దసాని సులోచన అమరవీరులకు నివాళులర్పించారు. మండలంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామల సర్పంచ్‌లు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకురాలు శ్రావణి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*
జగిత్యాల పట్టణంలోని 10వ వార్డు లింగంపేట్‌లో పోచమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న,జగిత్యాల పట్టణం మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత,మల్లీశ్వరి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జ్ఞాన అకాడమీ నవోదయ స్కూల్ ప్రవేశ పరీక్షలో ప్రభంజనం

*జగిత్యాల,ప్రభాతవార్త :*
జగిత్యాల పట్టణంలోని అత్యధిక సీట్లు సాధించిన జ్ఞాన అకాడమీ విద్యార్థులు,జగిత్యాల జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్ బైపాస్ రోడ్డులోని జ్ఞాన కోచింగ్ సెంటర్‌లో నవోదయలో కోచింగ్ పొందిన విద్యార్థులు,ఎం.శుభోష్,టి.హారిక,జి.సాయి,శీతల్,కె.అద్విత,జి.విశ్వవర్ధిని,వి ద్యార్థులను జ్ఞాన అకాడమీ డైరెక్టర్ కార్తిక్ కుమార్,మనోహర్ అధ్యాపక బృందం అభినందించారు.

# రాఘవపట్నం గ్రామంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని పెద్దమ్మ తల్లికి ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో గురువారం బోనాలు తీసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు భక్తి శ్రద్ధలతో ఊరేగింపుతో బోనాలు తీసి,అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి గ్రామ ప్రజలను చల్లగా చూడాలని,పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలగాని జలేంధర్,ఉపాధ్యాక్షులు ఇండ్ల లచ్చయ్య,ప్రధాన కార్యదర్శి కాళ్ల రమేష్,ముదిరాజ్ కులస్తులు,భక్తులు,పిల్లలు,యువకులు,పెద్దలు,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త



# శతాబ్దిలో జరగని అభివృద్ధి దశాబ్దంలో జరిగినందుకే ఉత్సవాలు

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవి శంకర్**

మల్యాల, ప్రభాత వార్త: సమైక్య పాలనలో నిరసనగా వారి నుండి విముక్తి కోసం సకల జనులతో ఉద్యమాలు జరిపి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు అమరుల త్యాగాలను స్మరిస్తూ దశాబ్ది ఉత్సవాలను జరుపుతున్నామని చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మల్యాల మండల పరిషత్ వద్ద అమరవీరులను స్మరిస్తూ నివాళులు అర్పించి అనంతరం ఆయన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి దేశంలో ఎక్కడ జరగలేదన్నారు. ఇటు అభివృద్ధి అటు సంక్షేమ పథకాలు రెండు కళ్ళ వలే ప్రభుత్వం పాలన సాగిస్తుందని, అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలలో ఎందుకు ఉత్సవాలు జరుపుకోవడం లేదని ప్రశ్నించారు. అంతేకాకుండా కేంద్రం కూడా ఉత్సవాలు జరుపుకోలేని పరిస్థితి ఉందని, తాము అభివృద్ధి చేసినందువల్లే ఉత్సవాలు జరుపుతున్నామని స్పష్టం చేశారు. దశాబ్ది ఉత్సవాలపై కల్లుండి కాబోదుల్లా మాట్లాడుతున్నారని వారికి 24





గంటల కరెంటు, ప్రాజెక్టులు, ఉచిత విద్య, వైద్యం, పెన్షన్లు, రైతుబంధు, రైతు భీమా, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బిజెపి, కాంగ్రెస్ పాలించే రాష్ట్రాలలో అభివృద్ధి చేయకపోవడం వల్లనే ఉత్సవాలు జరపడం లేదన్నారు. కేసీఆర్ అంటేనే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు అని, సంక్షేమంతో పాటు అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని ఆయన అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో పలు శాఖల అధికారులు సిబ్బంది ఎంతో కృషి చేశారని 20 రోజుల కార్యక్రమాల్ని విజయవంతం చేశారని ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్పిటిసి కొండా పలకల రామ్ మోహన్ రావు, ఎంపిడివో వెంకటేశం, వైస్ ఎంపిపి రవి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, నాయకులు రామ్ లింగా రెడ్డి, రాజేశ్వర రెడ్డి, సాగర రావు, మధుసూదన్ రావు, అజారుద్దీన్ తో పాటు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగం చిరస్మరణీయం



జమ్మికుంట, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగం చిరస్మరణీయమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయం దగ్గర గల అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి మానవ హారం నిర్వహించారు. అనంతరం అమరులకు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అమరుల సంస్మరణ తీర్మానం చేసి ఆ కాపీని కలెక్టర్ కి సిడిఎంఏ కి పంపిస్తూ అమరుల త్యాగాలు గుర్తు చేసుకుని 2 నిమిషాలు మౌనం పాటించి అనంతరం మున్సిపల్ పరిధిలో ఏ కార్యక్రమం ఇచ్చిన తమ వెంట ఉండి కార్యక్రమం ఇచ్చిన తమ వెంట ఉండి కార్యక్రమం విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందిస్తున్న సిఎల్ఆర్పీ లు, ఆర్పీలకు మున్సిపల్ తరపున వారికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కమిషనర్ బి. శ్రీనివాస్, కౌన్సిలర్లు, మేనేజర్ భూపాల్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మనీయం

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**

గంభీరావుపేట, ప్రభాతవార్త: అమరవీరుల త్యాగాలు, పోరాటాలు చిరస్మనీయంగా నిలుస్తాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ అన్నారు. తెలంగాణ అమరవీరుల స్మారక దినోత్సవ వేడుకలు గురువారం గంభీరావుపేట డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వరకు తెలంగాణలోని అమరవీరులు చేసిక పోరాటాలు, సేవలు మరువలేనివని కొనియాడుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. వారి త్యాగాలు వృధా పోనియమంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, అధ్యాపక బృంధం కృష్ణమూర్తి, ధర్మపురి, బిక్షమయ్య, అంజనేయులు, మనోహార్, ఆదివిష్ణు, కృష్ణప్రసాద్‌లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పాలనలో ప్రగతిబాటలో దూసుకుపోతున్న దేశం


- ఇంటింటికి అందుతున్న కేంద్ర, సంక్షేమ ఫలాలు
- వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి
- బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్



జమ్మికుంట, ప్రభాత వార్త: ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా గురువారం ఒక్క రోజు 35 లక్షల కుటుంబాలతో బిజెపి మమేకం అయ్యే కార్యక్రమాన్ని చేపట్టి ఇంటింటికి బిజెపి కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం శక్తి కేంద్రంలో 187, 189, 190 బూతుల పరిధిలోని ఇంటింటికి వెళ్ళి ప్రధాని మోడీ హయంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. అలాగే కరపత్రాలను పంచుతూ కేంద్రం అమలు చేస్తున్న ప్రయోజనాలను చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం ఇచ్చే నిధులను మళ్ళిస్తోందన్నారు. ఎన్నికల హామీలను నేరవేర్చడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైందని వివరించారు. సిఎం కేసీఆర్ మళ్ళీ జమ్మిక్కులు చేసే ప్రయత్నం చేస్తున్నారని, బిజెపి, మోడీ తిడుతూ కేసీఆర్ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. ఒక్కో కార్యకర్త తమ పరిధిలోని బూత్ లో కనీసం వంద కుటుంబాల వద్దకు వెళ్ళి కలువాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ 9 ఏండ్ల పాలనలో సాధించిన ప్రగతిని చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పొనగంటి శంకరయ్య, పోలింగ్ బూత్ అధ్యక్షులు పొనగంటి రవి కుమార్, గాండ్ల సంపత్, ఆకుల పోచయ్య, కైలాసకోటి గణేష్, దేవులపల్లి నవీన్, ఆకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రగతిపై ఇంటింటా ప్రచారం

మల్యాల, ప్రభాత వార్త: కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిది ఏళ్ళ పాలనలో జరిగిన అభివృద్ధి ప్రగతిపై గురువారం మల్యాల మండలం బలవంతపూర్ గ్రామంలో బిజెపి నాయకులు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య తో పాటు స్థానిక ఎంపిటిసి సంఘాని రవి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటా తిరిగి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రగతి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోను శ్రీనివాస్, ఖర్జు మహేష్, మహేందర్, నడిపి గంగయ్య,పాల్గొన్నారు.



# అమరుల త్యాగాల ఫలితమే ఈ తెలంగాణ రాష్ట్రం

**- ఎంపిపి రేణుకా దేవి**

ఓదెల, ప్రభాత వార్త: అమరుల త్యాగాల ఫలితమే ఈ తెలంగాణ రాష్ట్రం అని ఎంపిపి రేణుకా దేవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవంలో భాగంగా గురువారం ఓదెల మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ అమరుల సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల స్థూపానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం కోసం అసురులు బాసిన అమరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ రాష్ట్రం వస్తేనే నీళ్లు, నిధులు, నియమకాలు వస్తాయని కేసీఆర్ ఆనాడు పదవికి రాజీనామా చేసి 2001 లో కేసీఆర్ తెలంగాణ



రాష్ట్రం కోసం యవతకు దిశా నిర్దేశం చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం జన సముద్రంగా మార్చి 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత అనేక ఉద్యమకారుల త్యాగఫలితమే బంగారు తెలంగాణ రాష్ట్రమని వారన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలనే సైతం లెక్కచేయకుండా పణంగా పెట్టి తెలంగాణ సాధించుకున్న అమరులను తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరు తమ గుండెల్లో మర్చిపోకుండా ఉంచుకుని నిత్యం అమరవీరులకు జోహార్లు అర్పిస్తూనే ఉండాలని అన్నారు. మీ త్యాగాల ఫలితం ఏనాడు వృధా కాలేదని దాని ఫలితమే నని అన్నారు. నేడు పెద్దపల్లిలో తెలంగాణ అమర వీరుల కుటుంబాలను గౌరవిస్తూ వారికి సన్మానిస్తూ సత్కారం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి. సత్తయ్య, వెటర్నరీ వైద్యాధికారి కె. కుమారస్వామి, సూపరిండెంట్ శ్రీధర్, ఎంపిఓ వాజీద్, ఏఈ సమ్మిరెడ్డి, ఐకెపి ఎపిఎం లతా మంగేశ్వరి, ఏఈవో సంధ్య, శ్వేత, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, డాక్టర్ ఆయుర్వేదిక, పోతుగంటి రాజు, కల్లెపల్లి రవి కుమార్, వెంకట చారి, సతీష్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరుల సంస్మరణ దినోత్సవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం అమరుల సంస్కరణ దినోత్సవం నిర్వహించారు. జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధ్వర్యంలో తెలంగాణ అమరులను స్మరించుకుంటు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**- 17 బెటాలియంలో ......**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల భాగంగా మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17బెటాలియంలో అమరుల సంస్కరణ దిన్సోత సందర్భంగా అమరుల స్థూపం చిత్ర పటానికి బెటాలియం కమాండెంట్ జయరాజులు పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బెటాలియం కమాడెంట్ మాట్లాడుతూ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా అమరుల దినోత్సవం నిర్వహించుకోవడం రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పార్ధసారథి జెపి నారాయణ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పి కార్యాలయంలో అమరుల సంస్మరణ దినోత్సవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా జడ్పి కార్యాలయంలో అమరుల సంస్కరణ దిన్సోతవం సందర్భంగా జడ్పి చైర్పర్సన్ న్యాలకొండ అరుణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. మౌనం పాటించారు. అమరవీరుల సంస్మరణ తీర్మాణం ప్రవేశ పెట్టిన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండురు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జడ్పిటిసిలు కత్తెరపాక కొండ ఉమ, నాగం కుమార్, గట్ల మీనయ్య, కళావతి, లక్ష్మిణ్ రావు, కోమిరిశెట్టి విజయ, లక్ష్మణ్, వాణి, తిరుపతి, నర్సయ్య, కో ఆప్షన్ సభ్యులు చాంద్, జడ్పి సిఈవో గౌతం రెడ్డి, డిప్యూటి సీఈవో గీత సిబ్బంది పాల్గొన్నారు.

**- మున్సిపల్ కార్యాలయంలో**

తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ అధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల దినోత్సవం సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అమరుల త్యాగలను గుర్తు చేసుకోన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల స్మారక దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అమరుల మృతికి సంతాపసూచికంగా కార్యాలయ సిబ్బంది మౌనం పాటించారు. వివిధ కార్యక్రమాలలో తహసీల్దార్ మధుసుధన్‌రెడ్డి, మండల పరిషత్‌లో ఎంపీపీ వంగ కరుణ, ఎంపీడీవో శ్రీనివాస్‌లతో ఎంపీటీసీ సభ్యులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొరం పనులు ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని జంగమయ్య గుట్టకు మొరం పనులను గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు గురువారం ప్రారంభించారు. ముందుగా జంగమయ్య గుట్టలోని శివునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుట్టకు వెళ్లేందుకు మొరం పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఇంచార్జీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు, సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజువీర్‌లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమర వీరుల సంస్మరణ దినోత్సవం

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని ఎంపిపి పావని అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధనలో అమరులైన వీరుల త్యాగాలను గుర్తు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడీవో వెంకటేశ్వర్లు, పంచాయితీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరులకు గురువారం రాత్రి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్కరణ దినోత్సవంలో భాగంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరవీరులకు జోహర్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు పాపగారి వెంకటస్వామిగౌడ్, శివయ్య, రెడ్డిమల్ల రాజనర్సు, శ్రీనివాస్‌గౌడ్, బట్టు శంకర్, ఎగదండి స్వామి, కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, చంటి గంగారాంలతో పాటు ఆశావర్కర్లు, వివోలు తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్సై రమాకాంత్**

కోనరావుపేట, ప్రభాతవార్త



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, అపరిచితుల వ్యక్తుల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలనీ ఎస్సై రమాకాంత్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగహన కార్యక్రమాన్ని నిర్వహంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దొంగల బారిన పడకుండా ప్రధాన కూడలిల వద్ద, వ్యాపార దుకాణాల వద్ద సీసీ కెమెరాలను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజల జీవనం పూర్తిగా ఆన్‌లైన్ సేవల పై ఆధారపడడంతో ఎక్కువగా సైబర్ నేరాలు పెరిగిపోయాయని, వాటి పట్ల ప్రతి ఒక్కరూ అవగహన కల్గి ఉండాలన్నారు. సైబర్ మోసాలకు గురైనా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. బాల్య వివాహలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడంతో పాటు హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్యాల దేవయ్య, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## శివంగాళపల్లిలో ఎలుగుబంటి సంచారం

**-నాలుగు రోజులుగా గ్రామ శివారులో ప్రత్యక్షం**

**-భయాందోళన గురవుతున్న స్థానికులు**

కోనరావుపేట, ప్రభాతవార్త

కోనరావుపేట మండలం శివంగాళపల్లి గ్రామంలో ఎలుబంటి సంచారం చేస్తుండడంతో స్థానికులు భయాందోళనలకు గురి అవుతున్నారు. గత నాలుగు రోజులుగా గ్రామ శివారులో సంచరిస్తుండడంతో స్థానికులు అరచేతిలో ప్రాణాలను పెట్టుకోని జీవిస్తున్నారు. గ్రామ శివారులో అటవీ ప్రాంతం ఉండడంతో, ఎలుగు బంటి గ్రామంలో రావడంతో ఇండ్లకే పరిమితమవుతున్నారు. వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లెందుకు సైతం స్థానికులు జంకుతున్నారు. అధికారులు స్పందించి, అటవీ అధికారులు ఎలుగుబంటి బందించి, దూర ప్రాంతానికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతనార్త:



గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలోని పలువురు లబ్దిదారులకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ముగ్గురు లబ్దిదారులకు కొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షులు భూపతి సురేందర్ చేతులమీదుగా సీఎం సహాయ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక కుటుంభానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపధ్బాంధవులుగా ఆదుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవరాజు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దేవరాజు, సీనియర్ నాయకులు వేముల దేవగౌద్ , రమేష్, చీమల కిష్టయ్య, దేవయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

- స్థూపం ఆవిష్కరణ.. ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ సాధనకై విరోచిత ఉద్యమంలో కేసిఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అమరవీరుల ఆశయాలకు స్ఫూర్తిగా కడదాక సిఎం కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల స్థూపాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండి శ్రీనివాస్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో తెలంగాణ బిడ్డలు విరోచిత పోరాటం చేసి అసువులు బాసిన వారి ఆశయాల సాధనకై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సబ్బండ వర్గాలను కలుపుకుని 14సంవత్సరాలు తెలంగాణ కోసం పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దడానికి, అభివృద్ధి పథం వైపు అడుగులు వేస్తున్నారని కౌశిక్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలు అమలు జరుపుతూ అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను ప్రతిఇంటిలోని ఒక వ్యక్తికైనా కచ్చితంగా ఆందాయని కౌశిక్‌రెడ్డి అన్నారు. కొన్ని కుటుంబాల వారికి ఎక్కువ పథకాలు కూడా అందిన మాట వాస్తవమేనని అన్నారు. రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, కేసిఆర్ కిట్‌తో పాటు గృహలక్ష్మి, ఆసరా పెన్షన్లు, వితంతు, ఒంటరి మహిళ, వికలాంగుల, వృద్ధాప్య పెన్షన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందించిన గొప్ప పాలన దక్షత కల్గిన వ్యక్తి కల్వంకుంట్ల చంద్రశేఖర్ రావు అని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఉద్యమంలో వారి ప్రాణాలను సైతం త్యాగం చేసి రాష్ట్రం ఏర్పాటుకు ఎందరో త్యాగధనుల ఫలితమే ఈ బంగారు తెలంగాణ ఆవిర్భావమని కౌశిక్‌రెడ్డి అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంతో పొల్చుకున్న తెలంగాణలో తాగునీరు, సాగునీరు, ఉచిత విద్యుత్, పాడి పంటలతో అటు రైతాంగం, ఇటు ఐటి రంగంలో విద్యావంతులు దేశానికి తలమానికంగా నిలిచారని, ఈ కృషి బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలకు నిలువెత్తు దర్పణం అన్నారు. రేపు రానున్న అసెంబ్లీ సాధరణ ఎన్నికలో ముచ్చటగా మూడోవసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ హైట్రిక్ సాధించబోతున్నాడని అధికారం చేపట్టే ప్రభుత్వంలో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు భాగస్వామిగా నిలవాలని అప్పుడే హుజురాబాద్ నియోజకవర్గం అన్ని రంగాలలో సంపూర్ణ అభివృద్ధి వైపు దూసుకుపోతుందని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈ అమరవీరుల బహిరంగ సభలో హుజురాబాద్ ఎంపిపి ఇరుముల్ల రాణి, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, జెడ్పిటిసి బక్కారెడ్డి, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, ఆర్డివో బి హరిసింగ్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, ఎసిపి కోట్ల వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు ఎ సురేందర్‌రెడ్డి, పొలంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పంజాల సదానందం, పోడేటి రామస్వామి,

# కేసీఆర్ ప్రభుత్వ దశాబ్ది దగా పాలన

- ప్రజలను మోసగించి ఉత్సవాలా..? - కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఫైర్



**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని అధికారులకు వచ్చిన సిఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండానే మోసగిస్తున్నారని కరీంనగర్ మాజీ ఎంపి, కాంగ్రెస్ నాయకులు పొన్నం ప్రభాకర్ ఘాటుగా విమర్శించారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ పాలనపై నిరసిస్తూ దశాబ్ది దగా పేరుతో కార్యక్రమంలో భాగంగా మల్యాల మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కేసీఆర్ ఫోటో తో కలిగిన 10 తలల రావణసుర ఫ్లెక్సీని దహనం చేసిన అనంతరం తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.... దశాబ్ద కాలంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండానే దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. పైగా ఏ ముఖం పెట్టుకుని ఎన్నికలకు వెళ్తున్నారని ఆయన ప్రశ్నించారు. 10 రకాల పథకాలతో ప్రజలను దగా చేసి దశాబ్ది ఉత్సవాలను జరపడం పై ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడానికే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో దశాబ్ది దగా కార్యక్రమాలను జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలకు అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి ద్వారా మాదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు ముత్యం శంకర్, మల్యాల అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ చారి, కాంగ్రెస్ ఎస్‌సి సెల్ రాష్ట్ర కన్వీనర్ వెన్నరాజ మల్లయ్య, శనిగరపు తిరుపతి, బత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగపలమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** అమరుల త్యాగఫలమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని, వారి త్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పాత బస్టాండ్ అమరుల స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. అనంతరం సమీకృత కార్యాలయంలో అమరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ అమరుల త్యాగాల పలితమే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అని అన్నారు. తెలంగాణను అంధ్ర ప్రాంతంలో కలిపినప్పుడు 1956లో ప్రత్యేక రాష్ట్ర ఆలోచన తెలంగాణ ప్రాంత ప్రజల్లో వచ్చిందని అన్నారు. నైజం సర్కార్ నుంచి విముక్తి కల్పించేందుకు మన పూర్వీకులు పోరాటం చేశారన్నారు. రాచరిక వ్యవస్థ నుంచి విముక్తి కల్పించారన్నారు. సమాజంలో పెత్తందారుల సామాన్య ప్రజలను అణగదొక్కిన చీకటి రోజులు 1946,1948 వరకు ఉండేవన్నారు. తెలంగాణ ప్రాంతంలో వివక్షతకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేశారని గుర్తు చేశారు. మలి దశ ఉద్యమం 2001 కేసిఆర్ నేతృత్వంలో ప్రారంభమైందన్నారు. తోలి రోజు ఎగతాళి చేశారని అన్నారు. చరిత్ర తెలిసిన వాడే చరిత్రను నిర్మిస్తాడని అన్నారు. ఎన్నికలలో గెలుపోటములు సహజమని పేర్కొన్న అయన ఉద్యమం ప్రారంభించిన తొలినాళ్లలో పోటి చేసిన ఎన్నికల్లో కొట్లాడినమని గుర్తు చేశారు. మలిదశ ఉద్యమంలో ఏ ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పవద్దని భావించి శాంతియుత ఉద్యమనికి ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు2009 డిసెంబర్ వరకు ఒకరు కూడా ఉద్యమంలో ప్రాణాలు కోల్పోలేదని తెలిపారు. 2009 డిసెంబర్‌లో అప్పటి కేంద్ర ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటకు సుముఖత వ్యక్తం చేసి దాన్ని వెనుక తీసుకున్న నేపథ్యంలో ప్రాణ నష్టం జరిగిందన్నారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండుర ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ, జడ్పి వైస్ చైర్మన్ సిద్దం వేణు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పి అఖిల్ మహాజన్, ఆర్డీవో శ్రీనివాస్ రావు, అకునూరి శంకరయ్య, గడ్డం నర్సయ్య, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఐఐటి ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానించిన - దాసరి ఉష బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి



**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలోని రేవెల్లి తరుణ్ ఎస్/ఓ రెవెల్లి రాజయ్య అనే విద్యార్థి ఆల్ ఇండియా ఐఐటి ర్యాంక్ ఎస్టీ క్యాటగిరిలో 126 వ ర్యాంక్,ఓపెన్ క్యాటగిరిలో 13338 వ ర్యాంకు సాధించిన విద్యార్థుని ధూళికట్ట గ్రామ కూడలి వద్ద సన్మానించి,దారి ఖర్చులకు సహాయం అందజేసిన దాసరి ఉష,బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో నుండి ట్రైబల్ వెల్ఫేర్ చదువుకొని ఐఐటిలో ర్యాంకు సాధించడం అనేది ఎంతో కృషి,పట్టుదలతో కష్టపడితే తప్ప ఐఐటిలో సీటు రద్దు అని,బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని స్ఫూర్తితో తీసుకొని ర్యాంక్ సాధించడం అనేది చాలా సంతోషకరమైన విషయమని,ఈ విధంగా మన బిడ్డను మనం సన్మానించుకుంటేనే ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అవుతారనే సన్మాన సభ ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి,స్వీట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వారి దారి ఖర్చుల నిమిత్తం 3000 అందచేసినట్లు తెలిపారు. బిఎస్పి జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు,నియోజకవర్గ కోశాధికారి ఎండి రియాజ్,ఎలిగేడు మండల అధ్యక్షుడు మారం సతీష్‌యాదవ్,ఉపాధ్యక్షులు నాగేష్,మండల కమిటీ సభ్యులు అల్లి రమేష్,ప్రవీణ్,బివిఎఫ్ టీం మచ్చ రాహుల్, ఇరుగురాల్ల సాగర్,బొడ్డు విష్ణు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# కేసిఆర్ తస్మాత్ జాగ్రత్త.. చిల్లర సైకోలను కంట్రోల్ చేయకపోతే.. ప్రజల తిరుగుబాటు తప్పదు

- బిజెపి ఎమ్మెల్యే ఈటల హెచ్చరిక

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త** ప్రజాస్వామ్య దేశంలో పాలకులు.. ప్రజలకు సేవకులు అన్న విషయం మర్చిపోయి నీవు నామినేటెడ్ పదవులు కట్టబెట్టిన చిల్లర సైకోలు ప్రజల పట్ల.. పత్రికల పట్ల యజమానుల్లా వ్యవహరిస్తున్నారు. నాయకులు ఎప్పుడు ప్రజలకు సేవకులే కానీ, యజమాని కాదన్న విషయాన్ని నీ సైకోలు గుర్తించాలి. లేకపోతే సిఎం కేసిఆర్ తస్మాత్ జాగ్రత్త ప్రజల తిరుగుబాటు తప్పదు అంటూ మాజీ మంత్రి, బిజెపి శాసనసభ్యుడు ఈటల రాజేందర్ గురువారం సాయంత్రం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. హుజురాబాద్ నియోజకవర్గంలో శాంతిభద్రతలు పూర్తిగా సన్నగిల్లాయని, అధికార పార్టీ నేతలు సైకోళ్ల వ్యవహరిస్తూ ప్రజలను, ఉద్యోగులను, బిజెపి కార్యకర్తలను బెదిరింపులకు గురిచేస్తున్నారని పద్దతులను మార్చుకోవాలని ఈటల రాజేందర్ హితవు పలికారు. హుజురాబాద్‌లో ఏం జరిగిన కేసిఆర్ బాధ్యత వహించవల్సి ఉంటుందని ఈటల గుర్తుచేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎప్పుడు ఎన్నికలు వచ్చిన బిసిలకు ఆకర్షణీమైన స్కీంలు గుర్తుకు వస్తాయని ఈటల రాజేందర్ ప్రభుత్వ తీరుపై ఎండగట్టారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దమ్మంటే దళితబంధుపై సిఎం కేసిఆర్ ముఖాముఖి చర్చకు రావాలని సైకోలను పంపవద్దని సవాల్ విసిరారు. హుజురాబాద్ నియోజకవర్గాన్ని దళితబంధు పథకం కింద పైలేట్ ప్రాజెక్టుగా చెప్పుకుంటున్న కేసిఆర్ ప్రభుత్వం దళితులందరికి దళితబంధు ఇవ్వాలని, సగం డబ్బులు చెల్లించిన వారికి మిగతా సొమ్ము చెల్లించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. బిసిలకు సహాయం చేయాలనే చిత్తశుద్ది ప్రభుత్వానికి ఉంటే అన్ని కులాల బిసిలకు లక్ష రూపాయల సహాయం అందించాలని, ఇన్‌కం, కాస్ట్ సర్టిఫికెట్లు అడగవద్దని ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. బిసిలను మోసం చేసేందుకే బిఆర్ఎస్ ప్రభుత్వం బిసి పథకం తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు సిఎం కేసిఆర్ అబ్బజాగిరి కాదని తెలంగాణ ప్రజల చమట చుక్కల సొత్తు అని ఈటల గుర్తుచేసారు. హైద్రాబాద్‌లో ఉన్న ప్రగతిభవన్, సిఎం కారు పెట్రోల్ తెలంగాణ ప్రజల సొమ్మని ఈటల గుర్తుచేసారు. అనాడు మానుకోట రైల్వే స్టేషన్‌లో తెలంగాణ ఉద్యమకారులపై రాళ్లురువ్విన ఘన చరిత్ర ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిదని అలాంటి ఉద్యమ ద్రోహులు ఈరోజు తెలంగాణ బిడ్డలపై ప్రత్యేక్ష, పరోక్ష దాడులకు పాల్పడుతున్నారని ఈటల హితబోదచేసారు. ఈటల రాజేందర్ అనే ఎమ్మెల్యేకు గ్రూపులు, గుంపులు ఉండవని, బిజెపి పార్టీ హైకమాండ్ నిర్ణయం మేరకే తన నడవడిక ముందుకు సాగుతున్నదని, నాకు ఉన్న బలం.. నాకు ఉన్న బలగం.. నా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలేనని, నా సేవలను బిజెపి హైకమాండ్ వాడుకుంటున్నదని, బిజెపిలోనే కొనసాగుతానని ఈటల రాజేందర్ తేల్చి చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, బిజెపి సీనియర్ నాయకులు వలిగె సాంబరావు, చెల్పూర్ గ్రామ సర్పంచ్ నేరేళ్ల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్యాం సుందర్‌రెడ్డి, మండల సాయిబాబాలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.



# దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ దశాబ్ది దగా

**- కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** దశాబ్ది దగా పేరుతో బిఆర్ఎస్ పార్టీ ప్రజాధనాన్ని వృధా చేస్తుందని కాంగ్రెస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి ప్రకటించిన 10 హామీలను విస్మరించిన కేసీఆర్ వైఖరికి నిరసనగా టీపీసీసీ పిలుపుమేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్‌లో కేసీఆర్ విస్మరించిన 10 హామీలను సూచిస్తూ ఏరాప్టఉ చేసిన పది తలల రావణ కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కత్తి వెంకటస్వామి, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మేనేని రోహిత్‌రావు మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకుని ప్రజలను ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ప్రధానంగా అమలు చేయని హామీలైన రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, నిరుద్యోగుల ఉద్యోగాలు, గిరిజన, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, ఫీజు రీయింబర్స్మెంట్, పోడు భూముల పట్టాల పంపిణీ, ఇలాంటి అనేకమైన హామీలు అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకొని దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నరో తెలపాలని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రభుత్వం పాలనలో వైఫల్యం చెందిందని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరిస్తున్నారని తెలిపారు. ఏ ఆలోచనతో సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిరో అందుకు అనుగుణంగా సామాజిక సంక్షేమ తెలంగాణ ప్రజలకు అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ



తీసుకుంటుందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీలుపుమేరకు 119 నియోజకవర్గాలలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు. దిష్టిబొమ్మల దహనంతో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కనువిప్పు కలిగి ప్రజా స్వామ్యానికి గౌరవం ఇచ్చి సమీక్షించుకావాలని హితవు పలికారు. వచ్చే మూడు నెలల సమయంలో హామీలను అమలు చేసే ప్రయత్నం చేయాలని, లేదంటే చరిత్రహీనులుగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, పడాల రాహుల్ గౌడ్, కర్ర సత్య, ప్రసన్నా రెడ్డి, శ్రావణ్‌నాయక్, కొరివి అరుణ్‌కుమార్, సమద్ నవాబు, రహతు, హుస్సేన్, ఏస్‌ఏ మోసిన్, మేనేని రోహిత్‌రావు, అబ్దుల్ రహమాన్, బోనాల శ్రీనివాస్, కుర్ర పోచయ్య, సయ్యద్ అఖిల్, లింగంపల్లి బాబు, సలీముద్దీన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి ఉన్న మూడు సీట్లు కూడా రావు

**- సివిల్ సప్లయ్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలతో బీజేపీ గ్రాఫ్ మొత్తం పడిపోయిందని రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మాట్లాడుతూ.. కాంట్రవర్సీ వర్డ్స్‌తో పతాక శీర్షికలో ఉండాలన్న బండి ఆలోచన సరికాదని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఉన్న మూడు సీట్లు కూడా రావని అన్నారు. ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో ప్రచారంకు వెళ్లిన బండి సంజయ్‌కి ఎదురుదెబ్బలే తగులుతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాల గురించి బండికి చెబుతూ రివర్స్ అటాక్ చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి కొరకు కేంద్రం నుండి ఏం నిధులు తీసుకొచ్చారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరుతానని నన్ను ప్రాదేయపడిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాజకీయాలలో కుటుంబ సభ్యులు లాగడం విజ్ఞత కలిగిన రాజకీయ



నాయకుడి లక్షణం కాదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు కలిసి నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేయాలని బండి సంజయ్ ప్రచారం చేశాడని ఆరోపించారు. అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతుందని స్పష్టం చేశారు. కేంద్రం ప్రకటించిన అవార్డుల్లో ఎక్కువ శాతం తెలంగాణకే వస్తున్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలని హితువు పలికారు. ఈ సమావేశంలో నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కూర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బోనాలకు ఘన స్వాగతం పలికిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అనగానే అందరికి గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బంగారు బోనం ఉత్సవ్‌కు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, దుర్గా మాత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో బోనాలకు ప్రత్యేకత ఉందని, మతాలకతీతంగా, అట్టహాసంగా నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా మత సామరస్యాన్ని పెంపొందించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన అంఖా భవాని అంభే భవాని, తెలంగాణం సమర్పించింది ఒక బంగారు బోనం, జాతరో జాతర బాల్కంపేట ఎల్లమ జాతర నృత్యాలు చాలా ఆకర్షించింపజేశాయి. సుమారు 120 మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా 50 మంది పోతురాజుల వేశధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజేఆర్ ఫౌండేషన్ మెగా జాబ్ డ్రైవ్ జాబ్ మేళా విశేష స్పందన

**-1652 మంది యువత ఇంటర్వ్యూలు ఇవ్వగా 356 మంది అవకాశం పొందారు**

**- పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ అంబటి జోజిరెడ్డి**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఏజేఆర్ ఫౌండేషన్ నిర్వహించిన మోగా జాబ్ డ్రైఎ గురువారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా గల రెవెన్యూ గార్డెన్ యందు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథులుగా ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ అంబటి జోజిరెడ్డి, విశిష్ట అతిథులుగా అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, ప్రముఖ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ చైర్మన్



ఎర్రం రాజిరెడ్డి పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించారు. నలంద కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్, టాటా క్రోమా ఇన్ఫినిటీ ప్రైవేట్ లిమిటెడ్, విన్స్ గ్లోబల్ సర్వీసెస్, మెడ్ ప్లస్, ఇండియా మార్ట్, ఎన్నో సోర్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటేడ్, వివల్‌ఆర్ ఫెసిలి టేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, లింక్ వెల్, త్రీ జిహెచ్‌ఆర్ సర్వీసెస్, గూగుల్ పే, కాల్ మాన్ సర్వీసెస్, జింపాక్ట్, ముత్తూట్ గ్రూప్, విరాట్ ప్లాంట్ ఆర్గానిక్స్, ఆదర్శ ఆటోమేటిస్, హెచ్‌వన్‌హెచ్‌ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటేడ్, ప్రీమియర్ హెల్త్ కేర్ సర్వీసెస్, క్యాప్సిటన్ సర్వీసెస్ లిమిటెడ్, రిలయన్స్ జియో సర్వీసెస్ తదితర ప్రముఖ కంపెనీగా హెచ్చర్లు పాల్గొన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు జరిగిన ఈ మేళాలలో 356 మంది సెలెక్ట్ అయినట్టుగా ప్రకటించారు. వారికి చైర్మన్ అంబటి జోజిరెడ్డి, హెచ్‌ఆర్‌లు సర్టిఫికెట్లు అందించారు. జాబ్ మేళాలో పాల్గొన్న వివిధ కంపెనీలకు చైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగం సంపాదించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కంపెనీల నుండి వచ్చిన హెచ్‌ఆర్‌లు అందరికి శాలువాలు కప్పి మెమొంటోలతో సత్కరించారు. పాల్గొన్న విద్యార్థులందరికి కృతజ్ఞతలు తెలిపారు. అతిథులకు, వాలంటీర్లకు కార్యక్రమానికి సహకరించిన పెద్దెల్లి శేఖర్, విజయ్‌కుమార్ ముత్యాల తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అల్ఫోర్స్ నీట్-2023 ర్యాంకర్లను సన్మానించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** నీట్ 2023లో ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో గురువారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో కళాశాలలో ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖనఅతిథిగా యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజనల్ హెడ్ ఆత్మారామ్ విచ్చేసారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్వాన్ సర్వత్ర పూజ్యతే అన్నారు. కష్టపడి చదివితే ఎంతటి విజయాన్ని అయినా సాధించవచ్చాన్నారు. నీట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో అత్యుత్తమ డాక్టర్లుగా సమాజానికి సేవలు అందించాలని అన్నారు. ర్యాంకర్లను సన్మానించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాదన్నారు. అనంతరం ఆత్మారామ్ మాట్లాడుతూ.. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎలాంటి లోన్ సహాయ చేయడానికైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంసిద్ధం అన్నారు. ఛీఫ్ మేనేజర్ వి.మారుతి మాట్లాడుతూ.. యూనియన్ బ్యాంకు అందించే ఎడ్యుకేషనల్ లోన్ల గురించి వివరించారు.

# టిసిఎస్ సంస్థకి ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థినులు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** మే 25న టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన టిసిఎస్ కంపెనీ జాబ్ మేళాలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన రహత్ ఉన్నీసా బేగం(బీబీఏ కంప్యూటర్స్), ఎ.కుసుమ(డెటాసైన్స్), ఎం.అనుషా(బి.కాం కంప్యూటర్స్) తృతీయ సంవత్సరం విద్యార్థినులు ఎంపికైనట్లు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. టాస్క్ నిర్వహిస్తున్నా శిక్షణ, కళాశాలలో ప్రథమ సంవత్సరం నుండే నిర్వహిస్తున్న ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రతిభావంతులుగా రాణిస్తూ వివిధ దేశీయ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ టిపిఒ డాక్టర్ వి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్, టాస్క్ జిల్లా సమన్వయకర్త ఏ.గంగాప్రసాద్, అధ్యాపకబృందం తదితరులు పాల్గొన్నారు.

# దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ

**-9 ఏళ్ల బిజెపి మోడీ ప్రభుత్వం పాలన విధానాలతో దేవానికి ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం**

**-బీజేపీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ బిజెపి ప్రభుత్వం ఆలోచన విధానంతో మోడీ ప్రభుత్వ తొమ్మిదేళ్లుగా సాగిందని, దేశ హితం కోసం అహర్నిశలు కృషి చేస్తూ, పాలన విధాననాలలో దేశం దిశా దశ మోడీ ప్రభుత్వం మార్చిందని, ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీన్‌రావు అన్నారు. మహా జన్ సంపర్క్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం చేపట్టిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని కరీంనగర్ పట్టణంలోని విద్యానగర్‌లోని 368 పోలింగ్ బూత్ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 60 ఏళ్లలో జరగనివి 9 ఏళ్ల కేంద్ర బీజేపీ పాలనలో జరిగాయని, ఇన్నేళ్ల విజయవంతమైన పాలనతో బీజేపీ ప్రజానీకానికి మరింత చేరువైందన్నారు. దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వ పనితీరుపై పూర్తి విశ్వాసం నమ్మకంతో ఉన్నారని పేర్కొన్నారు. నాటి యూపీని ప్రభుత్వానికి భిన్నంగా బీజేపీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. 9 సంవత్సరాలలో ఎన్నో అద్భుతాలు, చరిత్ర సృష్టించే సాహసోపిత నిర్ణయాలు బీజేపీ ప్రభుత్వం తీసుకుందన్నారు. మోడీ ప్రభుత్వ ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన పట్ల ప్రజలం తా సంతోషంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాత ప్రవీణ్, ప్రదీప్, రాకేష్, అశోక్, శివ, ప్రణయ్, నితీష్, అనీల్ పాల్గొన్నారు.

# దశాబ్ది కాదు దగా ఉత్సవాలు

**- దశాబ్ది ఉత్సవాలతో ప్రజాధనం దుర్వినియోగం**

**- తెలంగాణ చౌక్‌లో రావణాసురిడి దిష్టిబొమ్మ దగ్ధం**

**వేములవాడ, ప్రభాతవార్త :**
దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని, ఇవి దశాబ్ది ఉత్సవాలు కాదు దగా ఉత్సవాలు అని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వేములవాడ బ్రిడ్జి నుండి ర్యాలీగా తెలంగాణ చౌక్‌వరకు వెళ్లి రావణాసురిని దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల పాలిట రావణాసురుడిగా మారినారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు కేజీ నుండి పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజు రీయంబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇల్లు, దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణమాఫీ, 12 శాతం ముస్లిం రిజర్వేషన్, 12 శాతం గిరిజన రిజర్వేషన్ మొదలగు ఇచ్చిన హామీలు ఏమైనాయని ప్రశ్నించారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసుకుంటున్నారని ప్రజలు ఇదంతా గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి తప్పక బుద్ది చెప్తారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, వకుళాభరణం శ్రీనివాస్, చింతపంటి రామస్వామి, షేక్ ఫిరోజ్ పాషా, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, కాయితి నాగరాజు, జడ్పీటీసీ నాగం కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కూరగాయల కొమురయ్య, కచ్చకాయల ఎల్లయ్య, కత్తి కనకయ్య, ఎర్రం రాజు, సోయినేని కరుణాకర్, పులి సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి 30 వేలు విరాళం అందజేసిన ఏనుగు మనోహర్‌రెడ్డి



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని జయవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లి దుర్గమ్మ ఆలయాల నిర్మాణానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి 30 వేలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూము భాగ్యలక్ష్మి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చెట్టిపల్లి నర్సయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎంధ్రియాల నాగరాజు, గౌడ సంఘం అధ్యక్షులు సార నర్సయ్య, చింతకుంట మల్లేశం, వార్డు సభ్యులు నేరెళ్ల వెంకటేష్, చింతకుంట మణిగౌడ్, కోల అంజి, సార మహేష్, మధు, చింటు, వెంకటవ్వ, నవ్య భూలక్ష్మి, బొందిల మహేష్, కాశ శ్రీనివాస్, శేఖర్, నాగరాజు, పొన్నం శ్రీధర్, భగవాన్, మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో విద్యార్థి ప్రతిభ



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
గురువారం వెల్లడైన నవోదయ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో తంగళపల్లి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ప్రతిభ చాటింది. పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న పసుల రాంచర్ 100 మార్కులకు గాను 95 ఆర్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచి నవోదయకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా రాంచరణ్‌ను జిల్లా విద్యాధికారి రమేష్‌తో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు అభినందించారు.

## అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**- ఎంపీపీ పడగల మానస**

**మండల పరిషత్‌లో తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి**

తంగళపల్లి, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వారి పాత్రను గుర్తుచేసుకుంటూ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన అమరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం అమరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లు అహర్నిశలు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లచ్చాలు, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సూపరిండెంట్ విజయేందర్‌రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, ఎంపిటిసిలు కుంటయ్య, దుర్గ ప్రసాద్, బుస్స స్వప్న, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండిజగన్, ఏపీవో నాగరాజు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల నిఘా వైఫల్యం

**- ట్రాక్టర్ యజమానుల బాధ్యతా రాహిత్యం**

**- క్రేజీవీల్ ట్రాక్టర్‌తో దెబ్బతిన్న తారు రోడ్డు**

**రుద్రంగి, ప్రభాతవార్త :**



అధికారుల నిఘా వైఫల్యం, ట్రాక్టర్ యజమానుల బాధ్యతా రాహిత్యంతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డు ధ్వంసమైన సంఘటన రుద్రంగి నుండి మానాల వెళ్లే రహదారిలో చోటుచేసుకుంది. పాత రోడ్డుపై తారు వేయడంతో ఇదే రహదారిలో విచ్చలవిడిగా రోడ్డుపై క్రేజీవీల్ ట్రాక్టర్‌లు తిరుగుతూ ఉండడంతో రహదారి ధ్వంసమైపోతుంది. ఇప్పటికైనా సంబంధితగ అధికారులు స్పందించి రోడ్డుపైన కేజీవీల్ ట్రాక్టర్లు తిరగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా తెలంగాణ అమరుల దినోత్సవం వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**



తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో, అమరవీరుల స్మారక స్థూపం వద్ద అమరవీరుల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ అతిథిగా ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ హాజరై మాట్లాడుతూ అమరుల త్యాగాల విలువ వెలకట్టలేనివన్నారు. అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమలత, మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబు, ఎంపిటిసిలు కావ్యశ్రీ బాల్‌రెడ్డి, రమేష్‌రావు, మ్యాకల గణేష్ , గడ్డం రణధీర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఎంపిడివో రవీందర్, ఎంపీవో ప్రదీప్, ఏపీవో రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న పురుషోత్తమ భారతిస్వామి

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని గురువారం శ్రీ శృంగేరీ శివగంగ జగద్గురు శ్రీశ్రీశ్రీ పురుషోత్తమ భారతి స్వామివారు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన స్వామివారికి అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారతి స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ అద్దాల మండపంలో ఆలయ ఈవో కృష్ణప్రసాద్ స్వామివారి ప్రసాదం అందజేయగా అనుగ్రహభాషణం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించేందుకే ఇంటింటికి బిజెపి

**- వేములవాడ ప్రజలతో రామకృష్ణ**

**వేములవాడ, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకే ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని చేపట్టామని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. మహాజన సంపర్క్‌లో భాగంగా గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. 9 ఏళ్ల పాలనలో మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. బిజెపి ప్రభుత్వం వస్తే ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో వివరించారు. నియోజకవర్గంలో ఒక్కో బూతు కమిటీ అధ్యక్షులు 100 కుటుంబాలను ఒకేరోజు కలిశారు. రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని రామకృష్ణ పేర్కొన్నారు.

## బిజెపి కరపత్రాల పంపిణీ

**చందుర్తి, ప్రభాతవార్త :**
మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో గడప గడపకు నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ గురువారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ భారతావణిని ప్రపంచ దేశాల ముందు అగ్రగామిగా నిలిపిన మోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామని, రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి ఓటువేసి అధికారం ఇస్తే నిజమైన అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు. అన్ని గ్రామాల్లో బిజెపి శ్రేణులు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, నాయకులు చిర్రం తిరుపతి, మెంగని శ్రీనివాస్, హన్మయ్య చారి, చింతకుంట గంగాధర్, లోకోజు సతీష్, గడికొప్పుల జీవన్, మొకిలె విజేందర్, ఎగమంటి శ్రీనివాస్, వంకాయల కార్తీక్, అంబాల శ్రీకాంత్, బండెల వెంకటేష్, ఆది రవి, నిట్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



కేంద్రప్రభుత్వం ద్వార అమలు అవుతున్న పథకాలను ఇంటింటికి తెలియజేసేవిధంగా ప్రతిఒక్క బిజెపి కార్యకర్త కృషిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. గురువారం కేంద్రప్రభుత్వం 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా పట్టణంలోని ముత్యాలమ్మవాడలో ఆయన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ సుపరిపాలనకు 9 సంవత్సరాలు పూర్తిఅయ్యాయని ఈ సందర్బంగా కేంద్రప్రభుత్వం ద్వార ప్రజలు అందుతున్న పథకాలను ప్రజలకు వివరించటం జరుగుతుందన్నారు. ప్రపంచ దేశాలకు భారత్ మార్గదర్శకంగా నిలిచిందన్నారు. కరోనాతో ప్రపంచం అంతా వణికిపోతున్న సమయంలో మోదీ ఉచితంగా కోట్లాదిమందికి టీకాలు ఇచ్చి ప్రజల ప్రాణాలు కాపాడాడని ఆయన అన్నారు. ధనక రాష్ట్రమైన తెలంగాణను కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చివేశాడని రానున్న రోజుల్లో తెలంగాణలో అదేవిధంగా మంథనిలో బిజెపి జెండా ఎగురటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాశ్,భోగోజు శ్రీనివాస్, ఎడ్ల సదాశివ్, దాసరి శ్రవణ్, కాసర్ల సూర్య, ఆకుల అరుణ్, తడూరి రవి, ఎడ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో కాంగ్రెస్ నాయకుల ఆందోళన

**- ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**

మంథని - ప్రభాతవార్త



ఎంతోమంది యువకుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న తెలంగాణను దగా చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వానికి నిరసనగా దశాబ్ది దగా పేరుతో మంథనిలో గురువారం కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టి ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. టిపిసిసి పిలుపుమేరకు ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో, నిరసన కార్యక్రమాన్ని చేపట్టి దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ సందర్బంగా ప్రభుత్వవ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్లాదిరూపాయల నిధులు వెచ్చించి పార్టీ ప్రచారకార్యక్రమాలు చేపట్టడం సిగ్గుచేటన్నారు. ధాన్యం కొనుగోలు జరిగినను నేటివరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమకాలేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు నిరాశతో ఉన్నారని కెసిఆర్ ప్రభుత్వం మాటలు తప్ప చేతలు లేవన్నారు. కెసిఆర్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు జంజర్ల శేఖర్, ఆజీంఖాన్, మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్, సీమంతుల ఓదెలు, మాచిడి రవితేజగౌడ్, పేరవేన లింగయ్యయాదవ్, వేల్పుల రాజు, గుండా రాజు, ఒడ్నాల శ్రీనివాస్, గోటికార్ కిషన్, రాంరాజశేఖర్, దొరగోర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, తోకల మల్లేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# 9ఏళ్ల పాలనలో మోసం, దగా చేసి తెలంగాణ సంపద దోచుకున్నారు

- హామీలను విస్మరించిన కెసిఆర్ - రాష్ట్ర సంపదను దోచుకున్నారు.
- ఖనిలో దశాబ్ది ఉత్సవాల నిరసన ర్యాలీ
- పట్టణంలో కెసిఆర్ పది తలల దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగీయులు
- బిఆర్ఎస్ పార్టీపై మండిపడ్డ డిసిసి అధ్యక్షులు మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ప్రజలను మోసం చేసి, దగా చేసి రాష్ట్ర సంపదను దోచుకున్నారని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆరోపించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై, చౌరస్తా నుంచి లక్ష్మినగర్ వరకు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిరసన ర్యాలీ నిర్వహించి, మేదరి బస్తీ రోడ్డు వద్ద సిఎం కెసిఆర్ పది తలల దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం ఈ తొమ్మిదేళ్లలో బిఆర్ఎస్ పాలనలో నెరవేర్చని హామీలను వినతి పత్రంగా రామగుండం తహ శీల్దార్‌కు అంద జేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల టిఆర్ఎస్-బిఆర్ఎస్ పాలనలో అవినీతి, దగా, మోసాలతో తెలంగాణ రాష్ట్ర సంపదను దోచుకున్నారే తప్పా, ప్రభుత్వ ఏర్పాటు సమయంలో తెలంగాణ సమాజానికి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ దశాబ్ది ప్రగతి ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజాధనాన్ని పార్టీ కార్యక్రమాలకు వాడుకుంటూ, అధికారులను ఇబ్బందులకు గురి చేయడం చాలా దారుణమని ఆయన ఆక్షేపించారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వ హామీలైన కెజీ నుంచి పిజి ఉచిత నిర్బంధ విద్య, ఫీజు రియంబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణ మాఫీ, 12శాతం ముస్లిం రిజర్వేషన్లు, 10 నుంచి 12 శాతం గిరిజన రిజర్వేషన్లను ఇప్పటి వరకు అమలు చేయకపోవడం అన్యాయమని, సబ్బండ వర్గాల ప్రజలు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ రామగుండం ఇన్‌ఛార్జి ఎంబడి రాజేశ్వర్, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గాదం విజయానంద్, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి, చుక్కల శ్రీనివాస్, మహమ్మద్ భాయ్, నాయకులు పెండ్యాల మహేష్, గట్ల రమేష్, తాళ్లపల్లి యుగేంధర్, పాతపల్లి రవి, తిప్పారపు శ్రీనివాస్, మేకల పోశం, దేవేందర్ రెడ్డి, గుండేటి రాజేష్, హనుమాన్ రెడ్డి, కిరణ్ గౌడ్, ఈదునూరి హరిప్రసాద్, అప్పాసి శ్రీనివాస్, నజీం, దూళికట్ట సతీష్, కౌటం సతీష్, సిరిశెట్టి సతీష్, కీర్తి నాగరాజు, విజయ్, గజె ల్లి నాగరాజు, కాంపల్లి సంతోష్, కనుకుంట్ల అశోక్, చక్రపాణి, శ్రీకాంత్, కేశవులు, మార్క రాజు, తిరుపతి రెడ్డి, అఫ్సర్, అక్షయ్, పప్పి, యాసిన్, రషీద్, గౌస్, బొద్దుల శంకర్ తదితరులున్నారు.




# మహాలక్ష్మి దేవాలయం అమ్మవారి చీరల వేలం ఎప్పుడు ?

**- పట్టించుకోని పాలకవర్గం**

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని మహిమాన్వితమైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయానికి భక్తులు ఇచ్చిన చీరలను ఏడాది గడుస్తున్నను పాలకవర్గం వేలంపాటలు నిర్వహించకపోవటంతో భక్తులు నిరాశకు గురవుతున్నారు. అమ్మవారికి ప్రతి సంవత్సరం అనేక చీరలను భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో సమర్పించుకుంటారు. కాగా అమ్మవారి చీరలను తీసుకుని ఇంట్లో ఉంచుకోవాలని చాలామంది భక్తులు సెంటిమెంట్‌గా భావిస్తారు. కాని పాలకవర్గం ఏడాది అయినను అమ్మవారి చీరల వేలంపాటలు నిర్వహించకపోవటం పట్ల భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన పాలకవర్గం, దేవాదాయ శాఖ అధికారులు స్పందించి అమ్మవారి చీరలను వేలం వేసి భక్తుల కోరికను నెరవేర్చాలని పలువురు కోరుతున్నారు.

# పోగొట్టుకున్న పర్సును అందించిన పోలీసులు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని బొక్కలవాగు వంతెనపైన దొరికిన పర్సును తిరిగి పోగొట్టుకున్న వ్యక్తికి చేర్చిన మంథని పోలీసుస్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ రాజేశ్, కానిస్టేబుల్ రాజు అందరి మన్ననలను అందుకున్నారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. గురువారం మంథని బొక్కలవాగు వంతెన వద్ద బందోబస్తులో ఉన్న హెడ్‌కానిస్టేబుల్ రాజేశ్‌కు అక్కడున్న వ్యక్తి తనకు వంతెన పైన పర్సుదొరికిందని తీసుకవచ్చి ఇవ్వగా వెంటనే హెడ్‌కానిస్టేబుల్ పర్సులోని ఐడి కార్డు ద్వార తోట రాజేందర్ అనే వ్యక్తిదిగా తెలుసుకుని అతనికి ఫోన్‌ద్వార సమాచారం ఇవ్వగా అతను మంథని నుండి కాటారం వెలుతున్నాడు. వెంటనే తిరిగి మంథనికి వచ్చి తన పర్సును తీసుకుని పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా పర్సుపోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి పర్సు అందించే విధంగా కృషిచేసిన బ్లూకోర్టు సిబ్బందిని ఎస్సై వెంకటేశ్వర్ అబినందించారు.

# డిస్పెన్సరీలో స్వచ్ఛతా పక్వాడా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని సెక్టార్ 3 డిస్పెన్సరీ ప్రాంగణంలో స్వచ్ఛపక్వాడా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం బచ్చు రవీందర హాజరయ్యారు. ఈ సందర్భంగా డిస్పెన్సరీ ఆవరణలో ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని, ప్రతీ ఒక్కరూ ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, పర్యావరణ అధికారి సురేష్ బాబు, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, సెక్టార్ 3 డిస్పెన్సరీ సిబ్బంది ఉన్నారు.

# అమరుల త్యాగాలతోనే దశాబ్ది ఉత్సవాలు

**వేములవాడ, ప్రభాతవార్త :**

అమరుల త్యాగాలతోనే దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర సాధనకు పునాదులు అమరుల త్యాగమేనని వారి త్యాగం లేనిదే తెలంగాణ ఉండేది కాదన్నారు. ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ ఉద్యమ నేతలు కేసీఆర్ నాయకత్వంలో పోరాటం నడిపి మన రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. వేములవాడలో ప్రతిఒక్క పౌరుడు కూడా ఇంటిముందటకు వచ్చి సకల జనుల సమ్మెలో వంటావార్పు, నిరాహార దీక్షలు చేసామని అందరికంటే గొప్ప త్యాగాలు చేసిన వాళ్లని ఇవాల ప్రాణాలు అర్పించిన వారికి మనం నివాళులు అర్పించుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నో పోరాటాల గడ్డమీద వెలసిన రాష్ట్రమని, రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల కోట్ల బడ్జెట్‌లో అన్ని రకాల అభివృద్ధి చెందినటువంటి రాష్ట్రంలో మీరందరూ కూడా అభివృద్ధి చెందుతూ మీ అందరి కూడా స్వేచ్ఛగా ముందుకు పోయేటువంటి పరిస్థితి వచ్చిందంటే అది అమరుల త్యాగ ఫలితమేనని ఉద్యమనేత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేసిన పోరాటం మాత్రమేనని అన్నారు. ఒకప్పుడు ఎండాకాలంలో తాగుదామంటే మంచినీళ్లు దొరకని పరిస్థితి ఉండేది కానీ ఇప్పుడు వేములవాడ పట్టణంలో తొమ్మిది వేల కుటుంబాలు మనం మిషన్ భగీరథ ద్వారా



మంచినీరు ఇచ్చుకుంటున్నామన్నారు. అలాగే గుడిచెరువును మిషన్ కాకతీయ ద్వారా పూర్తిగా కూడికలు చేసి మధ్యమానేరు జలాశయం నుంచి లిఫ్ట్ పెట్టి గత నాలుగు సంవత్సరాలుగా గుడి చెరువు ఎండిపోతలేదు అలాగే తెలంగాణ వచ్చిన తర్వాత 600 గురుకుల పాఠశాలల పెట్టి ఒక్కొక్క అబ్బాయి అమ్మాయి మీద 1 లక్ష 15 వేలు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. 2014లో తెలంగాణ రాకముందు తెలంగాణలో సగటు ఆదాయం, 1,17000 ఉంటే ఇవాళ 3 లక్షల 17 వేల రూపాయలకు పెరిగిందంటే నిజంగా అది తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అని, విద్యార్థులు ఈ విషయాన్ని గురుకులాల్లో చూసి మీరు కూడా తప్పకుండా తెలుసుకోవాలన్నారు. ఎందుకంటే మీరే భవిష్యత్తు తెలంగాణలో ఇంకా గొప్పగా తీర్చిదిద్దేది మీరే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, కమిషనర్ అన్వేష్, పార్టీ అధ్యక్షులు పుల్కం రాజు, గోస్కుల రవి, మల్యాల దేవయ్య, కౌన్సిలర్లు మారం కుమార్, జడల లక్ష్మి, జోగిని శంకర్, సిరిగిరి రామచందర్, యాచమనేని శ్రీనివాసరావు, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, బింగి మహేష్, గోలి మహేష్, కోఆప్షన్ సభ్యులు బాబున్, నాయకులు పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, గడ్డం హన్మాండ్లు, సుధాకర్‌రావు, గూడూరి మధు, భాస్కర్‌రావు, వెంగల శ్రీకాంత్, నరాల దేవేందర్, వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, కొండ కనకయ్య, సలీం, ఆరె సత్యనారాయణ, పెంట బాబు, దమ్మ భాస్కర్, టైలర్ శ్రీనివాస్, కృష్ణమూర్తి, పీర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి.. సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

**- పదవులు ముఖ్యం కాదు**

**- ప్రజా సేవే లక్ష్యం**

**- ఎమ్మెల్యే చెన్నమనేని**

**చందుర్తి, ప్రభాతవార్త :**

అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని, తమకు పదవులు ముఖ్యం కాదని ప్రజాసేవే లక్ష్యమని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి మండలంలో గురువారం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు మాట్లాడుతూ తనకు పదవులపై మోజు లేదని ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యే అయినానని గుర్తు చేశారు. నర్సింగాపూర్ గ్రామంలో దళితబంధు యూనిట్, రూ.20 లక్షలతో నిర్మించే గ్రామ పంచాయతీ భవనానికి, 9 లక్షలతో నిర్మించే గ్రంథాలయ భవనానికి భూమిపూజ చేశారు. అలాగే 5 లక్షలతో నిర్మించిన రెడ్డి సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో వంటావార్పు చేయడం తెలంగాణ ఉద్యమంలో పాల్గొని మన రాష్ట్రాన్ని సాధించుకున్నామని, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అమరులకు నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ దశాబ్ది ఉత్సవాల్లో రైతు దినోత్సవం, మన ఊరు మన బడి, విద్యా పండుగ, మహిళా దినోత్సవ కార్యక్రమాలను జరుపుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో వచ్చే సవాళ్లకు తెలంగాణ రాష్టంటం ఏ విధంగా జవాబు చెప్పాలనే విషయంపై కసరత్తు



చేస్తున్నామన్నారు. దళితబంధు మొదటి విడతలో 100 యూనిట్లు వచ్చాయని పారదర్శకంగా వాటిని నైపుణ్యం, పట్టుదల కలిగిన నిరుపేదలకు అందించామని, జులై మాసంలో 1100 కొత్త దళితబంధు యూనిట్లు రాబోతున్నాయని గ్రామానికి ఖచ్చితంగా 10 మంది 15 యూనిట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లకు కూడా మార్గదర్శకాలు వచ్చాయని అర్హులైన అందరికీ ఇస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి 3 గ్రామాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలుకు ఆలోచన చేస్తున్నారన్నారు. విద్యుత్‌పై ప్రభుత్వం 12వేల కోట్లు ఖర్చుచేసి రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తుందన్నారు. ప్రజలు కూడా అభివృద్ధిపై ఆలోచన చేయాలన్నారు. ప్రజాబలం ఉన్నంతసేపు తనను ఏ శక్తి అడ్డుకోదన్నారు. అలాగే మర్రిగడ్డ గ్రామంలో నాయి బ్రాహ్మణ సంఘానికి భూమిపూజ, రామారావుపల్లె గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, కిచెన్ షెడ్‌ను ప్రారంభించారు. లింగంపేట గ్రామంలో మూడు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభించారు. మల్యాలలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ, రీడింగ్ రూమ్ ప్రారంభం, దళితబంధు యూనిట్లను ప్రారంభించారు. అలాగే చందుర్తి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో అద్దె వ్యవసాయ యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్, సర్పంచులు రావల్లి గంగాధర్, కమలాకర్‌రావు, లింగంపల్లి కరుణాకర్, దప్పుల లక్ష్మి, లక్ష్మీనారాయణగౌడ్, దుమ్ము అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో ప్రదీప్, ఐకెపి ఎపిఎం రజిత, పంచాయతీ కార్యదర్శులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి గోడ గడియారం వితరణ



**ఎలిగేడు, ప్రభాతవార్త :**

ఇటీవల ఎలిగేడు మండల కేంద్రంలోని నిర్మించిన రేణక ఎల్లమ్మ దేవాలయానికి ఆర్యవైశ్య మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్‌బాబు గురువారం గోడ గడియారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు అడ్డగుంట శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు వేగోళపు నాగరాజు, డైరెక్టర్ బుర్ర రాజు, గౌడ సంఘం నాయకులు బుర్ర గణేష్, అడ్డగుంట రవిగౌడ్, కెక్కర్ల చంద్రయ్య, బుర్ర శ్రీనివాస్, బుర్రసాయి, తదితరులు పాల్గొన్నారు.

## వారంత సంతలో జూట్ బ్యాగుల పంపిణీ



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

యైటింక్లయిన్ కాలనీలోని వారంత సంతలో సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో ఉచితంగా జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అఫీషియేటింగ్ ఎస్‌ఓటూజిఎం బచ్చ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమక్రమంగా ప్లాస్టిక్ వస్తువులను తగ్గిస్తూ బట్ట సంచులను వాడాలని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేందర్ ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీ క్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పి.వి.రమణ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, పర్యావరణ అధికారి సురేష్ బాబు, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్ తదితరులున్నారు.

## తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన ఎంపీపీ



**రుద్రంగి, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రుద్రంగి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగం స్వరూప మహేష్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగం స్వరూప మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అందుకనే అమరుల త్యాగాలను ప్రతిఒక్కరూ గుర్తుచేసుకోవాల్సిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఏర్పాటు చేసి అమరజ్యోతిని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, వార్డు మెంబర్ చెప్యాల గణేష్, పూదరి శ్రీనివాస్, దయ్యాల నారాయణ, సింగారపు గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను స్మరించుకునేలా స్మారక స్థూపాలు ఏర్పాటు

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

**మంథని - ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అనేక మంది వీరులు ప్రాణత్యాగాలు చేశారని అమర వీరుల త్యాగాలను స్మరించుకునేలా స్మారక స్థూపాలను ఏర్పాటు చేసుకోవటం జరుగుతుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా గురువారం మంథని పట్ట ణంలో బొక్కలవాగు వంతెనపైన అమరవీరుల స్మారక స్థూపం ఏర్పాటుకు ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో అమరుల త్యాగాలను బిఆర్ఎస్ పార్టీ స్మరించు కుంటుందన్నారు. అమరవీరుల ఆకాంక్ష మేరకు నేడు రాష్ట్రంలో కెసిఆర్ పరిపాలిస్తున్నాడని తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను గౌరవించిన ఘనత కెసిఆర్‌కు దకు ృతుందన్నారు. అమరవీరుల కుటు ంబాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా



నిలిచి వారిని అన్నివిధాలుగా ఆదుకుందన్నారు. అమర వీరుల స్మారకంగా హైదరాబాద్ నడిబొడ్డులో అమరవీరలు స్మారకస్తూపాన్ని ముఖ్యమంత్రి అవిష్కరిసు ్తన్నాడని ఆయన అన్నారు. అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పలువురు ఉద్యమకారులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిడివో రమేశ్‌తో పాటు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాం

**- అమరవీరుల ఆశయాల సాధనకు మరింత కృషి చేస్తాం**

**- అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ఉద్యమ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి సాధించామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్వయం పరిపాలన సాగించిన పది సంవత్సరాల సందర్భంగా టిఆర్ఎస్-బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ధి ఉత్సవాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా ఏరియాలో నిర్మించిన అమరవరుల స్మారక స్థూపం వద్ద ఆయన అమరవీరులకు ప్రత్యేక శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాల్లో తెలంగాణ



రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచి అమరవీరులు కన్న కలలు నిజం చేసిందని, రామ గుండం ఎమ్మె ల్యే కోరు కంటి చందర్ అన్నా రు. ఆయన మాట్లా డుతూ అమరవీరుల త్యాగా లను నిరంతరం స్మరి ంచుకోవాలనే సదాయశంతో ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, అందులో భాగంగానే అమర జ్యోతి ఏర్పాటు చేశారని అన్నారు. ఉద్యమంలో అసువులు బాసిన 615 అమరవీరుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం, 10లక్షల ఆర్థిక సహాయం అందజేశారని వెల్లడించారు తొలి దశ ఉద్యమంలో 369 మంది, మలి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారని అన్నారు. అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అమరులైన ఉద్యమ వీరుల జాబితా చదువుతూ పేరుపేరునా వారిని స్మరించుకున్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులున్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరు ప్రజాధనాన్ని దుర్గినియోగం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి



ఎలిగేడు, ప్రభాతవార్త : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రజాధనాన్ని తన పార్టీ ప్రచారం కోసం వినియోగంచుకుంటుందని దీని ద్వారా ప్రజలకు ఒరిగిందేమీ లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సుల్తాన్‌పూర్ సర్పంచ్ వెంకటేశ్వరరావు, శివపల్లి సర్పంచ్ శ్వేత సంతోష్‌రావు అన్నారు. గురవారం నియర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దశాబ్ది ఉత్సవాల పేరుతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి ప్రయత్నం చేయడంతో జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ దిష్టిబొమ్మ దగ్ధం చేయకుండా బంధవస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రభుత్వం 80 కోట్ల ప్రజాధనాన్న తెచ్చించి తమ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ తిరుపతిగౌడ్, అమ్ముల శ్రీనివాస్, అమ్ముల రాయమల్లు, గణేష్‌లతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరవలేని ఎంపీపీ స్రవంతి

**ఎలిగేడు, ప్రభాతవార్త :**

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన తెలంగాణ అమరుల త్యాగాలు మరవలేని అని ఎలిగేడు స్రవంతి జూలపల్లి ఎంపీపీ రమాదేవి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణకలు అన్నారు. గురువారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరుల కుటుంబ సభ్యులను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సింధుజ, వెంకటేశ్వరరావు, గొల్లే కావేరి భూమేష్, ఐలయ్యయాదవ్, ప్రభావతి, జితేందర్‌రెడ్డి, స్వప్న, ఎల్లవ్వ, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సింగరేణి ప్రభావిత గ్రామాల సమస్యలు పరిష్కరించండి

**- కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త**

సింగరేణి ప్రభావిత గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిస్తూ ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి సింగరేణి ఆర్జీ 3 జిఎం సుధాకర్‌ను కోరారు. ఆర్జీ 3జిఎంగా నూతనంగా భాద్యతలు తీసుకున్న సుధాకర్‌ను ఆయన గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ సింగరేణి ప్రభావిత గ్రామాలైన కన్నాల, నాగారం తదితర గ్రామాల్లోని ప్రజలకు అవసరమయ్యే కనీస సౌకర్యాలు కల్పించాలని సింగరేణి ప్రభావిత ప్రతి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేసేవిధంగా చూడాలని ప్రభావిత గ్రామాల్లోని యువకులకు సింగరేణిలో ఉపాధి కల్పించేవిధంగా చూడాలని ఆయన కోరారు. కొన్ని గ్రామాల్లో రోడ్లను ఏర్పాటుకు, హైమాస్‌లైట్ల ఏర్పాటుకు అవసరమయ్యే నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆర్జీ 3 జిఎం సుధాకర్‌ను ఆయన శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్నాల సర్పంచ్ మంగా దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఐలి ప్రసాద్, మోహన్‌యాదవ్, భండారి ప్రసాద్, మబ్బు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మేరీమీడియా ట్రిక్స్ పాఠశాలపైన చర్యలు తీసుకోవాలి

**- సిఐటియు కార్యదర్శి బూడిద గణేష్**



**మంథని రూరల్ - ప్రభాతవార్త**

మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలోని మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాల యాజమాన్యం బుక్‌స్టాల్ యజామనితో కుమ్మకై పాఠశాల ఎదుట దుకాణం ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని వీరిపైన విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బుక్‌స్టాల్‌ను సందర్శించి అధిక ధరలకు పుస్తకాలు, నోట్‌బుక్‌లు విక్రయించటాన్ని తెలుసుకుని మండల విద్యాధికారి కార్యాలయానికి ఫిరా ్యదు చేయటానికి వెళ్లగా కార్యాలం మూసిఉండటంతో గేట్‌కు ఫిర్యాదును అంటించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా పాఠశాల యాజమాన్యం అక్రమంగా బహిరంగంగా పాఠశాల ఎదురుగా పుస్తకాల దుకాణం తెరిచి అధికదరలకు విక్రయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దీనిపైన విద్యాశాఖ అధికారి స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయనతో పాటు ఎంఎస్ఎఫ్ అధికార ప్రతినిధి కడారి సతీష్, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## బిజెపి మహిళామోర్చ అధ్యక్షురాలిగా మౌనిక

**మంథని రూరల్ - ప్రభాతవార్త**



భారతీయ జనతాపార్టీ మంథని మండల మహిళా మోర్చ అద్యక్షురాలిగా కాకర్లపల్లి గ్రామానికి చెందిన బోసల్లి మౌనిక ను నియ మించారు. ఈమేరకు గురువారం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మహిళలను భారతీయ జనతాపార్టీ పక్షాన పనిచేసేవిధంగా చూడాలని పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, నాయకులు బూడిద రాజు, ఎడ్ల సదాశివ్, బోసల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఏరియా I ఎల్20 సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో రామగుండం ఏరియా 1 ఎల్ 20 సమావేశం యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్య అతిథులుగా బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జ్, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, సిఎంపిఎఫ్ కమీషనర్ శ్రీహరి పచౌరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని అధ్యక్షతన భారత దేశంలో ఈ సంవత్సరం జి 20 సదస్సు జరుగుతుందని, అందులో భాగంగానే ఎల్ 20 కార్మికుల సమస్యలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, తీర్మాణాలు చేసి జి 20 సదస్సులో తీర్మాణాలు చేయాల్సిన అవసరం ఉన్నదని, దీన్ని బిఎంఎస్ జాతీయ నాయకులు హిరణ్మె పాండే అధ్యక్షతన దేశంలో 100 ఎల్ 20 సదస్సులు జరుపుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగానే సింగరేణిలో ఎల్ 20 నాలుగు సదస్సులు జరుపుకుంటున్నామని, ఇందులో భాగంగా గోదావరిఖనిలోఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ సమ్మిట్‌లో బొగ్గు పరిశ్రమల కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చ జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో నాయకులు టి.పవన్



కుమార్, మంద రమాకాంత్, పులి రాజారెడ్డి, పొన్నమనేని వేణుగోపాల్ రావు, వై.సారంగపాణి, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, వడ్డెపల్లి కుమారస్వామి, అరుకాల ప్రసాద్, పెండెం సత్యనారాయణ, మామిడి స్వామి, బూర్ల లక్ష్మినారాయణ తదితరులున్నారు.

# కేసీఆర్ రావణాసుర దిష్టిబొమ్మ దహనం

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట

శంకరపట్నం, ప్రభాత వార్త:

టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కేసీఆర్ చేపట్టిన దశాబ్ధి ఉత్సవాలను నిరసిస్తూ కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారిపై కాంగ్రెస్



పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కేసీఆర్ రావణసుర దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, పోలీసులు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్ నుండి విడుదలైన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... దశాబ్ధి ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా చేస్తున్నారని



అన్నారు. ఉండటానికి ఇల్లు లేక పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, సిఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇస్తాడు అని వెయ్యి కండ్లతో ఎదిరి చూస్తున్న ప్రజలకు దశాబ్ధి కాలంలో నిరాశే మిగిలిందని అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ పోడు భూములకు పట్టాలు ఇస్తా, అవసరం అయితే కూర్చీ వేసుకుని మీ సమస్య పరిష్కరిస్తామని అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తానని మాయమాటలతో కాలం వెళ్ళబుచ్చుతున్నారని అన్నారు. ప్రభుత్వ సంపదను కొల్లగొట్టి యువతను మద్యానికి బానిస చేస్తున్నారని ఆవేదన వ్యక్త పరిచారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య, మానకొండూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర చారి, నాయకులు జనగాం శ్రీనివాస్, నాంపల్లి తిరుపతి, ఉప్పుగల్లు మల్లారెడ్డి, రాజు రెడ్డి, ఎస్ఎల్ గౌడ్, రమణారెడ్డి, జనగాం రాజయ్య, జాంగీర్ షారూక్, తాటిపల్లి కృష్ణమూర్తి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సాహించాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి

జమ్మికుంట, ప్రభాత వార్త:

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలని ప్రోత్సాహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి అన్నారు. జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల ఆరోగ్య శాఖ సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రులలో ప్రసవాలను నిరుత్సాహపరచాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల జరిగేలా, తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండడం కోసం పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ తర్వాత కేసీఆర్ కిట్ కూడా ఇవ్వడం జరుగుతుందని, ప్రైవేటు డెలివరీలను ఒకవేళ ప్రోత్సహిస్తే వారి సాలరీ స్టాప్ చేయబడుతుందని అన్నారు. అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఒకవేళ పాటించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం హెచ్ఓ డాక్టర్ చందు, హుజురాబాద్ సూపరిండెంట్ డాక్టర్ రమేష్, వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్స్ సాజిద్, శంకర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్స్ రేష్మ, అశోక్, హెచ్ఈవో రమేష్, సూపర్‌వైజర్స్ ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల సంస్మరణ సభ తీర్మానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల సంస్మరణ సభ తీర్మానం ప్రత్యేక సమావేశంనకు అధ్యక్షత వహించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత ప్రవేశపెట్టిన అమరుల సంస్మరణ తీర్మానంను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన అమరువీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, అదనపు కలెక్టర్లు మంద మకరంద్, బిఎస్ లత, డిసిఎంఎస్ చైర్మన్, జెడ్పిటిసిలు, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు, ఎంపిపిలు, జెడ్పి సిఈవో రామానుజన్ చార్యులు అమరవీరుల కుటుంబాలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని స్మారక జ్యోతిలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించిన తెలంగాణ అమరవీరుల స్మారకజ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్.

# ఘనంగా తెలంగాణ అమరుల దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ధి ఉత్సవాలలో గురువారం వీణవంక మండల కేంద్రంలో అమరుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శంకరపట్నంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం

శంకరపట్నం, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు మండల గ్రామాల్లో నిర్వహించిన దశాబ్ధి ఉత్సవాలు గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవంతో ముగిశాయి. శంకరపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఉమ్మెంత్త సరోజన, ఎంపిడివో బషీరుద్ధీన్, పరిషత్ పాలకవర్గం తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుని శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపిపి తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో అమరవీరుల సంస్మరణ సంతాప సభను ఉద్ధేశించి మాట్లాడారు... దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంటా మైపాల్, ఎంపిటిసిలు విద్యార్ధి వరలక్ష్మి, సంపత్, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల తిరుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ అసమర్థ పాలనలో ప్రజలు అష్టకష్టాలు

**బిఆర్ఎస్ పాలనలో ఉద్యమ ఆకాంక్షలను కెసిఆర్ తుంగలో తొక్కారు.**

**ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయం వరకు విద్యను అమ్మకానికి పెట్టారు.**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

సిఎం కెసిఆర్ అసమర్థ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వ దశాబ్ది దగాకు తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ భారీ నిరసన ప్రదర్శన, జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసన ర్యాలీ, వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ జెండాలు, నల్ల జెండాలు పట్టుకొని నిరసన, కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు, సిఎం డౌన్‌డౌన్ అంటూ కెసిఆర్ దిష్టిబొమ్మ దహనాలు, చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసనలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరకపోగా, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, దశాబ్ది కాలంలో సిఎం కెసిఆర్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు దశాబ్ది ఉత్సవాల పేరిట తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను కెసిఆర్ ఏ విధంగా మోసం చేస్తున్నారో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు పిసిసి పిలుపుమేరకు జగిత్యాల నియోజకవర్గ స్థాయిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో వివిధ గ్రామాల నుండి భారీ స్థాయిలో తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక ఇందిరా భవన్ నుండి దశాబ్ది కాలంలో కెసిఆర్ వైఫల్యాలతో కూడిన ఫ్లెక్సీలు, ఒక కార్డులతో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. సోనియా గాంధీ జిందాబాద్ జీవన్‌రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. స్థానిక పాత బస్టాండ్ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహం నుండి తహశీల్‌చౌరస్తా వరకు ర్యాలీగా తరలివెళ్లారు. తహశీల్ చౌరస్తాలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో విఫలం కావడంతో పాటు నీళ్లు, నిధులు, నియామకాల్లో విఫలవ ుయ్యారని ఆరోపించారు. 9 ఏండ్లలో రూ.6 లక్షల కోట్లు అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు.





**ఇందుకేనా తెలంగాణ కోరుకుంది.....**

కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక్క ఎకరానికి కూడా అదనంగా సాగునీరు అందించారా అని, ఎస్ఆర్ఎస్‌పి కాలువలు 9 ఏండ్లుగా మరమ్మత్తులు చేపట్టలేదని, మిషన్ భగీరథ పేరిట రూ.40 వేల కోట్లు అప్పుల భారం మోపారని, అందరికి సమాన విద్య అంటూ కెజి టూ పిజి హామీ అమలు చేయలేదని, 30 వేల ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చేయలేదు, ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయం వరకు అమ్మకానికి పెట్టారని, స్థానికత ఆధారంగా తెలంగాణ కోసం ఉద్యమిస్తే, తెలంగాణలో స్థానికత ప్రశ్నార్థకమైంది, పరిపాలన సౌలభ్యం కోసమే అంటూ 33 జిల్లాలు ఏర్పాటుచేసి, జిల్లాకు 33 ఉద్యోగాలు అయినా కల్పించారా అని సిఎం కెసిఆర్‌ను ప్రశ్నించారు. జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలనే ప్రతిపాదనలకు అనుగుణంగా దళితులకు నిధులు కేటాయిస్తే ఖర్చు చేయకుండా క్యారీ ఫార్వర్డ్ చేసి, మభ్య పెట్టేందుకు దళితబంధు తెరపైకి తెచ్చారన్నారు. 2022-23లో నియోజకవర్గానికి 1500 మందికి దళితబంధు ఇచ్చేందుకు రూ.17,700 కోట్లు బడ్జెట్ ఆమోదం పొందితే ఒక్కరికైనా దళితబంధు ఇచ్చారా చెప్పాలని మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సవాలు విసిరారు. దళితులను, బలహీన వర్గాలను కెసిఆర్ దగా చేస్తున్నారని అన్నారు. మైనార్టీలకు జనాబా ప్రాతిపదికన నిదులు కేటాయించే అవకాశం ఉన్నా ఎందుకు కేటాంచడం లేదని ప్రశ్నించారు. ఉచిత విద్యుత్ అమలుచేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కిందని అన్నారు.

24 గంటల సరఫరా చేసినట్లయితే ట్రాన్స్‌ఫార్మర్ వారిగా శ్వేత పత్రం విడుదలచేయాలని డిమాండ్ చేశారు. కళ్లం కాడ వడ్లు కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని జీవన్‌రెడ్డి అన్నారు.

**దశాబ్ది ఉత్సవాలు ఎందుకు....?**

కాంగ్రెస్ పరిశీకులు దీపక్ జాన్

బంగారు తెలం గాణ అని చెప్పి అప్పుల తెలంగాణ చేసినందుకా మద్యం తెలంగాణ చేసినంద ుకా, దళితులకు మూడు ఎకరాల భూమి ఇయ్యనందుకా, ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామి ఇచ్చినందుకా అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని కెసిఆర్ చెప్పినందుకా ఈ దశాబ్దిఉత్సవాలు అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో 9 రకాల నిత్యావసర వస్తువులు ఇచ్చారని, ఇప్పుడు కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని మండిపడ్డారు.

అంతకుముందు వక్తలు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని, ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఇప్పుడు ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని బిసి రుణాలు అంటూ ప్రజలను మోసం చేసేందుకు సిఎం కెసిఆర్ మరోనాటకం ఆడుతున్నారని అన్నారు. మద్యం అమ్మకాలు రూ.10 వేల కోట్ల నుండి రూ.40 వేల కోట్లకు పెంచుకోవడమేనా రాష్ట్ర అభివృద్ధి అని కెసిఆర్‌ను నిలదీశారు. సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ నాయకులకే ఇస్తున్నారని విమర్శించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, జగిత్యాల జిల్లాను అభివృద్ధిచేసిన జీవన్‌రెడ్డిని రాబోయే ఎన్నికలో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి కార్యదర్శి బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, గాజంగి నందయ్య, మోయిజొద్దిన్, మన్సూర్, కొండ్ర జగన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా మధు, ఎన్నారై కన్వీనర్ చాంద్‌పాషా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, నేహాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీంధర్‌రావు, మోతె గంగాధర్, మ్యాకల రమేష్, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, తాటిపర్తి శోభ, కొమ్ముల లక్ష్మి, జితేంధర్, గంటి జగదీశ్వర్, బింగి సుమ, బీర్‌పూర్, సారంగాపూర్, రాయికల్, మండలాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్‌కుమార్ తప్పుడు ఆరోపణలు చేయవద్దు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కాంగ్రెస్ నాయకుడు లక్ష్మణ్‌కుమార్ నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే కోర్టులో పరువునష్టం దావా వేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాన భవన్‌లో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. ధర్మపురి నియోజకవర్గంలో 2018 అసెంబ్లీ ఎన్నికలలో నాపై పోడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఓట్ల లెక్కింపు అవకతవకలు జరిగాయని తప్పుడు ప్రచారం చేస్తుండటం సరికాదని, కేసు ఎప్పుడో తీర్పు వచ్చేదని, తీర్పు రాకుండా ఇతర పిటిషన్లు వేస్తూ ప్రజలతోని సానుభూతి పొందాలని చూస్తున్నాడని అన్నారు. 30 ఏళ్ల ప్రజా జీవితంలో మచ్చలేని జీవితాన్ని గడిపానని ఎన్నికల ఫలితాలలో నాపై అడ్లూరి తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని, కోర్టు తీర్పు అనంతరం అడ్లూరి లక్ష్మణ్‌పై న్యాయపరంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఎన్నికల ప్రక్రియ రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కమిషన్ పరిధిలో జరుగుతుందని, ఎలక్షన్ కమిషన్ పూర్తి స్వయం ప్రతిపత్తిగల సంస్థనరని ఇలాంటి అవకత వకలకు ఆస్కారం ఉండదని పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. నిబంధన ాకారమే ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మే రకు ఇవి ఎంలను ధర్మపురి కాలేజిలో భద్రపరచారని, లక్ష్మణ్ అనుమానించిన పది బూతుల్లో ఎలాంటి ఓట్ల తేడాలు లేవని ధర్మపురి ఎన్నిక ఫలితాలకు సంబంధించిన చర్చ ఎక్కడైనా సరే సిద్ధమని లక్ష్మణ్‌కుమార్‌కు సవాల్ విసిరారు. ఎన్నికలకు సంబంధించిన సిసి పుటేజి నీ దగ్గరనే ఉందని కోర్టులో సమర్పించి చిత్తశుద్ధి చాటుకోవాలని, స్ట్రాంగ్‌రూమ్ తాళాలు నా చేతిలో ఉన్నాయనడం విడ్డూరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.



# చిగురుమామిడి మండల అమరవీరుల కుటుంబాలకు జడ్పీలో సన్మానం

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రోజున కరీంనగర్‌లో జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో చిగురుమామిడి మండలంనకు చెందిన ముగ్గురు అమర వీరుల కుటుంబాల సభ్యులు సుదగోని శ్రీహరి (ఇందుర్తి), దారవేణి కొమురవ్వ (గాగిరెడ్డిపల్లి), బూరుగు రాజయ్య (చిగురుమామిడి)లను పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, సుడా చైర్మెన్ జివి రామకృష్ణ, చిగురుమామిడి మండల జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు పూలమాలతో సత్కరించి శాల్వతో సన్మానించారు. చిగురుమామిడి మండల పరిషత్‌లో కూడా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ అమర వీరులకు ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడీఓ ఎం నర్సయ్య, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేటలో ఉడుగుల పోచమ్మతల్లి బోనాల పండుగ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ. అనంతరం ముదిరాజ్ కుల దైవం పెద్దమ్మతల్లి బోనాల జాతర కార్యక్రమం హస్నాబాద్‌లో హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల రామ్‌కుమార్, భారతి రాజయ్య, నాయకులు శ్రీనివాస్, చిరంజీవి, మహేష్, శ్రీకాంత్, జంగిలి రాజేష్, ప్రవీణ్, రమేష్, లక్ష్మణ్, నవీన్, నాయకులు, కుల సంఘం నాయకులు, తదిత ారులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు చివరి రోజైన పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూ అధ్యక్షతన గురువారం నిర్వహిం ృచిన తెలంగాణ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి విడత ఉద్యమంలో, మలి విడత ఉద్యమంలో ఆత్మ బలిదానాలు చేసిన అమరుల త్యాగాన్ని మరువ లేమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ అమరుల కుటుంబాలకు 10లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి వారిని గౌరవించిందని అన్నారు. అలాగే రానున్న రోజులలో ఇల్లు లేని అమరుల కుటుంబాలకు గృహలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఇచ్చే 3లక్షల రూపాయలను మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా సభలోని వారందరూ రెండు నిమిషాలు మౌనం పాటించని అమరులకు నివాళి అర్పించారు.

# ఉద్యమాలు త్యాగాల ఫలితంగానే తెలంగాణ



- అమరుల త్యాగాలు మరువలేనివి - ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో పోరాటం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో/ప్రభాతవార్త :** అమరుల త్యాగాలను గుర్తు చేసుకునేందుకు హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద స్తూపం నిర్మాణం చేసుకొని ప్రారంభించుకోవడం జరుగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక అమరవీరుల స్తూపంనకు ఎఫ్ పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నివాళులర్పించి, వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తొలిదశలో 300 మంది పోరాటంలో పాల్గొని అమరులైనారని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు, సంస్కృతి, ఆత్మ గౌరవంతో 30 సంవత్సరాలు గడిచినప్పటికీ ఉద్యమం కొనసాగించడం జరిగిందని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో





పోరాటం సాగించి మనం తెలంగాణ సాధించుకున్నామని వివరించారు. 2001లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అన్ని వర్గాల వారు పోరాటంలో పాల్గొని, ఆనాటి ప్రజా ఉద్యమం ద్వారా, అన్ని పార్టీలను ఏకం చేయడం జరిగిందని అన్నారు. ఉద్యమాలు, త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అమరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగిందని, అమరుల సజీవ సాక్ష్యం స్తూపాలేనని అన్నారు. అనంతరం గాలిలోకి పావురాలను ఎరుగవేశారు. అమరులకు నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్సీ ఎల్.రమణ, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష,ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్లు మంద మకరంద్, బిఎస్ లత, జెడ్పిటిసిలు, ఎంపిపిలు ,సర్పంచులు, కౌన్సిలర్స్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, అమరవీరుల కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.



# నుస్తూలాపూర్ గ్రామ పంచాయతీకి ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్

- మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న సర్పంచ్ రావుల రమేష్



**తిమ్మాపూర్:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామ పంచాయతీకి ఐఎస్ ఓ 9001 సర్టిపికెట్ సాధించింది. అబివృద్ధిలో నుస్తులాపూర్ గ్రామ పంచాయతీ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు గ్రామ పంచాయతీ ఐఎస్ఓ 9001సర్టిఫికెట్ పొందింది రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ,పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా సర్పంచ్ రావుల రమేష్ అందుకున్నారు. కరీంనగర్ జిల్లా నుండి ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్ పొందిన గ్రామ పంచాయతీగా నుస్తులాపూర్ స్దానం సంపాదించింది. సుడా చైర్మన్ జి.వి రామకృష్ణ రావు, జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, యంపీపీ కేతిరెడ్డి వనితా దేవేందర్ రెడ్డి, యంపీడిఓ రవిందర్ రెడ్డి. ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోగా వాటర్ ఫౌంటెన్‌ను పనులు పూర్తి చేయాలి

- ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఫౌంటెన్ కరీంనగర్‌లో
- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో కరీంనగర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మానే రివర్ ఫ్రంట్‌లో భాగంగా వాటర్ ఫౌంటెన్ పనులను ఆగస్టు 15లోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్‌లో ఇరిగేషన్, టూరిజం, వాటర్ ఫౌంటెన్ నిర్మాణ ఏజెన్సీలతో నిర్వహించిన సమావేశంలో వాటర్ ఫౌంటెన్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. ప్రపంచంలో సీయోల్, చైనా దేశాల తర్వాత 3వ అతిపెద్ద ఫౌంటెన్ కరీంనగర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ రూ.35కోట్లతో నిర్మిస్తున్న ఈ ఫౌంటెన్ నిర్మాణంతో మానేరు రివర్ ఫ్రంట్ ప్రత్యేక కళా సంతరించుకోనుందని తెలిపారు. ఈ వాటర్ ఫౌంటెన్ పనులను వేగవంతంగా చేపట్టి ఆగస్టు 15లోగా పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, ఇరిగేషన్ ఈఈ నాగభూషణం, టూరిజం కార్పొరేషన్ ఎఈ జీవన్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి కొమురయ్య, వాటర్ ఫౌంటెన్ నిర్మాణ ఏజెన్సీ ఇంజనీర్ అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరడమంటే బీఆర్ఎస్‌కు సహకరించినట్లే

- బిఆర్ఎస్ కంటే కాంగ్రెస్‌పైనే కేసీఆర్ నమ్మకం ఎక్కువ
- లిక్కర్ నిందితులు తప్పించుకునే వీల్లేకుండా పకడ్బందీగా ఆధారాలు సేకరించే పనిలో సీబీఐ, ఈడీ
- ప్రచారం కోసం వెయ్యి కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తారా?
- ధరణి బాధితులతో పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ పెట్టొచ్చు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధిపై పరేడ్ మైదానంలో బహిరంగ చర్చకు సిద్ధమా?
- ప్రజలను మోసం చేయడంలో బీఆర్ఎస్‌ను మించిన తోపు లోకంలోనే లేరు
- అమరవీరుల కుంటుంబాలను 9 ఏళ్లుగా పట్టించుకొని కేసీఆర్.. పిలిచి సన్మానించడం పెద్ద జిమిక్కు
- తెలంగాణలో బీజేపీ సింగిల్‌గానే పోటీ చేస్తుంది
- డబుల్ బెడ్‌రూం ఇండ్ల పేరుతో కేసీఆర్ డ్రామా చేస్తున్నాడు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ వ్యాఖ్యలు
- కరీంనగర్ ఇంటింటికి బీజేపీ పేరుతో ప్రజలను కలుస్తున్న బండి సంజయ్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో చేరడమంటే బీఆర్ఎస్‌కు సహకరించినట్టేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నాయకుల కంటే కాంగ్రెస్ పైనే ఎక్కువ నమ్మకం ఉందన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీని నడిపిస్తోందే కేసీఆర్ అని, 30 స్థానాల్లో ఆ పార్టీకి డబ్బులు పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ నుండి ఎవరు గెలిచినా మళ్లీ వెళ్లేది బీఆర్ఎస్ లోకేనని చెప్పారు. కేసీఆర్‌ను ఓడించాలి, ప్రజలను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్న నాయకులంతా ఈ విషయంపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. లిక్కర్ నిందితులు తప్పించుకునే వీల్లేకుండా పకడ్బందీగా ఆధారాలు సేకరించే పనిలో సీబీఐ, ఈడీ నిమగ్నమై ఉందన్నారు. 9 ఏళ్లుగా ప్రజలను పట్టించుకొని కేసీఆర్ ప్రచారం కోసం వెయ్యి కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఏనాడూ అమరవీరుల కుటుంబాల ముఖం చూడని కేసీఆర్ ఇయాళ పిలిచి సన్మానం చేయడం శంకరమ్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం వెనుక పెద్ద జిమ్మిక్కు అని అన్నారు. మహా జనసంపర్క్ అభియాన్‌లో భాగంగా బండి సంజయ్ గురువారం కరీంనగర్‌లోని చైతన్యపురి, జ్యోతినగర్ కాలనీల్లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పేరుపేరునా పలకరిస్తూ నరేంద్రమోదీ ప్రభుత్వం గత 9 ఏళ్లలో సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి, పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. స్టిక్కర్లను స్వయంగా అంటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నేను కూడా 57వ డివిజన్(జ్యోతి నగర్, చైతన్యపురి) పరిధిలో ఇంటింటికి వెళుతూ ప్రజలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇంటింటికి బీజేపీ కార్యక్రమం ద్వారా ఈ ఒక్కరోజే 35 లక్షల కుటుంబాలను కలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. తెలంగాణలో 90 లక్షలకుపైగా కుటుంబాలుంటే అందులో మూడో వంతకుపైగా కుటుంబాలను బీజేపీ కార్యకర్తల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకుల వరకు కలిసేలా కార్యాచరణ రూపొందించామన్నారు. ఒది ఒక రికార్డు అన్నారు. ఉదయం 9 గంటల వరకే నాకు అందిన సమాఆచారం ప్రకారం బీజేపీ కార్యకర్తలు, నాయకులు దాదాపు 10 లక్షల కుటుంబాలను కలుసుకుఆన్నరు. మధ్యాహ్నాం ఒంటి గంట వరేకు 35 లక్షల కుటుంబాలను కలిసి మోడీ పాలనపై కరపత్రాలు పంపిణీ చేసామని చెప్పారు. తెలంగాణలో బీజేపీ లెక్క సింగిల్ గానే పోటీ చేస్తుందని, అధికారం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.







